ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:283 శనివారం 6-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## 'కలలకు రెక్కలు' పథకంతో
# విదేశీ విద్యకు సహకారం

- పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు
- త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్
- మూడేళ్లల్లో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించాలి... మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలి
- ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్
- విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తోన్న మంత్రి లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భామిని ఏపీ మోడల్ స్కూలును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు



2




**పార్వతీపురం మన్యం జిల్లా, భామిని, డిసెంబర్ 5 ( లక్ష్యం ప్రతినిధి) :** విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికోసం 'కలలకు రెక్కలు' పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం, భామిని గ్రామంలో ఏపీ మోడల్ హైస్కూల్లో జరిగిన పీటీఎం 3.%వా% కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్, టీచర్, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్ ను పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి కూర్చుని చూశారు. ఈ సందర్భంగా భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయి... దీనికి అందరూ సహకరించాలి. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారు. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకునేందుకు... దానికి అనుగుణంగా విశ్లేషించుకుని స్కై, మౌంటెన్, స్ట్రీమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోంది. నేను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉంది. పిల్లలు కూడా వాటిని అందిపుచ్చుకుంటున్నారు. పరీక్షలు జరిగిన తర్వాత సమర్థత తెలుసుకోవడం కాకుండా... ఎప్పటికప్పుడు పిల్లల చదువును విశ్లేషించేలా క్లిక్కర్ బాగా పని చేస్తోంది. పిల్లలు మట్టిలో మాణిక్యాలు... సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరు. అంధ క్రికెట్ క్రీడాకారిణి కరుణ కుమారి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అంధ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ను సాధించింది. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది... నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. అందుకే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాం. అంతే కాకుండా... ఈ తరహా సమావేశాల్లో అందరూ పాల్గొంటున్నాం. పల్నాడులో మెగా పీటీఎంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధిలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి**

'ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారు... కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నాం. విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. దానికి సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరాం చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్ లు ఉండేవి. ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించాం.

## విద్యార్థులను దేశానికి పనికొచ్చే శక్తులుగా
# తయారు చేయాలి

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతర సమన్వయం అవసరం
- కేరళ తరహా విద్యావిధానం అమలు అవసరం
- రాష్ట్ర ఐ.టి., మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ చొరవతో చేపట్టిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు మంచి ఫలితాలు
- జెన్ జీ కాలంలో విభిన్న రంగాల్లో సృజన అందరికీ అవసరం
- పుస్తకాలు చదవడం మనల్ని ఉన్నతంగా నిలబెడుతుంది... గ్రూప్ లైబ్రరీలు ఏర్పాటు కావాలి
- గంజాయి, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని కలిసికట్టుగా నిర్మిద్దాం
- చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన మెగా టీచర్స్ -పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





2

**చిలకలూరిపేట, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) :** 'తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సుహృద్భావ సంబంధాలుండాలి. వారి మధ్య ఎంతటి మంచి వాతావరణం ఉంటే పిల్లల్లోనూ అట్లాంటి పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అవసరం. మీ వ్యక్తిత్వం లేదా చదువు విషయాల్లో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్ గా తీసుకోవల్సిన అవసరం లేదు. అవి మనం ఆకాశమంత ఎదిగిన తర్వాత గురువు ఆశీర్వాదాలుగా గుర్తుండిపోతాయ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. పాఠశాలల్లోని విషయాలను కూడా రాజకీయం చేసేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని, ఇటీవల పిఠాపురంలో జరిగిన చిన్న సంఘటనకు రాజకీయ రంగు పులిమి చిన్నారులను దానిలోకి లాగే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల పెద్దలు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేలాది ఎకరాలను కొల్లగొట్టే ఘనులు ఉన్న సమాజంలో పిల్లలకు ఆడుకోవడానికి పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో భాగంగా చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూలులో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేటి రోజుల్లో విభిన్న సృజన అనేది ప్రతి విద్యార్థికి అవసరం. గురువులు కూడా కేవలం విద్యార్థులను జీతగాళ్లుగా తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, దేశానికి పనికొచ్చేలా తీర్చిదిద్దాలి. పిల్లల్లోని సృజనను గుర్తించి వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి. కేరళ తరహాలో విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతరం సమన్వయం చేసుకునేలా ముందుకు సాగాలి. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు మీద అందరికీ అవగాహన ఏర్పడుతుంది. విద్యార్థి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. వాటిని ఎలా ఉపయోగించుకోవాలి.. ఎలా అధిగమించాలో ఇటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలుస్తుంది.

## సీ. ఆర్. మీడియా అకాడామీ చైర్మన్ తో
# సమాచారశాఖ డైరెక్టర్ విశ్వనాధ్ భేటీ


2

**విజయవాడ, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) :** సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన యీ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
### 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం

**అమరావతి, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు.

# దేశ నిర్మాణంలో యువత పాత్రే కీలకం.

- గత ఏడాది తల్లికి వందనం క్రింద 67.50 లక్షలు మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ 10 వేల కోట్లు అందజేశాము.
- మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశాలు విద్యార్థులు బంగారు భవిషత్తుకు పునాది.
- రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధే మాలక్ష్యం.
- యువతకు స్ఫూర్తిని కలిగించేలా ప్రథాతలు పేర్లతో ప్రభుత్వ పథకాలు .
- రూ 97.40 లక్షలతో పాఠశాల ల్యాబ్లు, మౌళిక వసతుల భవనాలు ప్రారంభోత్సవాలు.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి


2

ఏలూరు/నూజివీడు, డిసెంబరు 5 (లక్ష్యం ప్రతినిధి) : నూజివీడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ ( బాలికలు) ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పిటియం 3.0 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్, విద్యార్థినులుతో మమేకం అయ్యి విద్య, పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనపథకం, తదితర విద్యాపథకాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రూ 97.40 లక్షలతో ( పియంయస్ హెచ్‌ఆర్‌ఐ) నిధులతో బాలికల గ్రంథాలయం,కెమిస్ట్రీ, సైన్స్, బయాలజికల్ ల్యాబ్లు, ప్లే గ్రౌండును, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ రాజ్ భవన్
# ఏపీ 'లోక్ భవన్' గా పేరు మార్పు

విజయవాడ, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) : భారత ప్రభుత్వ హెూం మంత్రిత్వ శాఖ నుండి అందిన సమాచారం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ 'రాజ్ భవన్, ఆంధ్రప్రదేశ్' పేరును 'లోక్ భవన్, ఆంధ్రప్రదేశ్' గా మార్చడానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము నోటిఫికేషన్ జారీ చేశారు.




## మృతి చెందిన రైతు నాగలింగం
# కుటుంబానికి అండగా ఉంటాం
### మంత్రి అచ్చెన్నాయుడు హామీ

2

అమరావతి, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) : అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు చిల్లా నాగలింగం అప్పుల బాధలను తట్టుకోలేక ఈనెల 4వ తేదీన పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమైన, బాధాకరమైన సంఘటన అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నానని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు

# పదో తరగతి పేద విద్యార్థులకు
## అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్

- పబ్లిక్ పరీక్షల ఫీజు కింద రూ.2,60,875 చెల్లింపు
- ధర్మవరం నియోజకవర్గంలోని 41 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది విద్యార్థులకు చేయూత

3

అమరావతి, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) : పేద విద్యార్థులపట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రేమాభిమానాన్ని కనబరిచారు.

## నగరంలో రెండు రోజులపాటు
# కృష్ణవేణి సంగీత నీరాజనం

- సంగీత ప్రియులను అలరించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం
- రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం
- కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి. వెంకటేశన్
- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ లు (సంగీత నాటక అకాడమీ), రాష్ట్ర పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో తుమ్మలపల్లి కళా క్షేత్రంలో

3

## వినియోగదారులకు వెంటనే
# సర్వీస్ ను అందించాలి
### ఏపీసీపీడీసీఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లా రెడ్డి

3

విజయవాడ, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) : స్థానిక పీడబ్ల్యూడి (గ్రౌండ్స్) వద్ద గల ఏపీసీపీడీసీఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లా రెడ్డి శుక్రవారం గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల ఎస్ఈ, డీఈ, ఈఈ, ఎస్ఏఓ లతో నిరంతరాయ విద్యుత్, పీఎం సూర్య ఘర్, రెవెన్యూ కలెక్షన్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యానికే
# కూటమి తొలి ప్రాధాన్యత

- అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్ సెంటర్లు మంజూరు
- వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం
- ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి అడుగులు
- అనుసంధానానికే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



3

**అద్దంకి, డిసెంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) :** గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఆరోగ్యశాఖ

విద్యార్థులను దేశానికి పనికొచ్చే శక్తులుగా

# తయారు చేయాలి






(మొదటిపేజీ తరువాయి )

దీనివల్ల మంచి ఫలితాలు వస్తాయి. గురువును దైవంగా భావించే సంస్కృతి మనది. గురువులు కేవలం పాఠాలే కాదు జీవితాలు చెబుతారు. వారి మార్గదర్శకంలో మనం ఎంతో ఎదుగుతాం. నాకు చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన దేశభక్తి పాఠాలు, గొప్ప నాయకుల చరిత్రలు నన్ను ఎంతో ఆలోచింపజేశాయి. ఈనాడు మీ ముందు ఇలా ఉన్నానంటే గురువులు చెప్పిన పాఠాలే ప్రధాన కారణం.

**ఉన్న స్థలాలు దోచుకుపోయేవారు ఎక్కువయ్యారు**

గతంలో పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించేవారు. ఐఏఎస్ కృష్ణతేజ గారి తాతగారు మైలవరపు గుండయ్య వందల ఎకరాల భూమిని ప్రజాహితం కోసం దానం చేశారు. మైలవరపు గుండయ్య పేరు మీద ఒక చౌక్ ఉంది అంటే ఎంత దానశీలి అనేది తెలుస్తుంది. ఇక్కడి స్కూల్ కి శ్రీ తోట చంద్రయ్య గారు స్థలం దానం చేశారని అధికారులు తెలిపారు. విద్యార్థులకు, మనకు అలాంటి పెద్దల దీవెనలు ఉండాలి. అయితే నేటి రోజుల్లో అలాంటి పరిస్థితి లేదు. ఉన్న స్థలాలను దోచుకుపోయేవారు ఎక్కువయ్యారు. ఇటీవల నేను మైసూరవారిపల్లె వెళ్లినపుడు అక్కడున్న పాఠశాలకు ఆట స్థలం లేదు అని తెలిసి, స్వయంగా నేను కొనుగోలు చేసి ఇచ్చాను.

**లైబ్రరీ నిండుగా పుస్తకాలు.. 25 కంప్యూటర్లు అందిస్తాను**

ఇప్పుడు కూడా శారద పాఠశాల సందర్శించినపుడు గ్రంథాలయంలో తగినన్ని పుస్తకాలు లేవని అర్థమైంది. పాఠశాలకు విభిన్నమైన పుస్తకాలతోపాటు వాటిని భద్రపరుచుకునేందుకు బీరువాలను అందజేస్తాను. ఇక్కడ లైబ్రరీ నిండుగా తెలుగు, ఇంగ్లీష్, హిందీ పుస్తకాలు ఇస్తాను. అలాగే 25 కంప్యూటర్లను పాఠశాలకు ఇస్తాను. ఆట స్థలం కోసం అధికారులు స్థలం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలి.

**చదువుతోనే అద్భుతాలు జరుగుతాయి**

చదువు అనేదే సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుంది. డబ్బు, వస్తువులు మన దగ్గర నుంచి వెళ్లిపోవచ్చు. చదువు మాత్రం ఎప్పుడు మన దగ్గర ఉండే శక్తి. సృజనాత్మక, శాస్త్రీయమైన చదువు ద్వారా అద్భుతాలను ఆవిష్కరించొచ్చు. కేవలం పాఠ్యపుస్తకాలే కాదు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, మహనీయుల చరిత్రలు, ఇతర పుస్తకాలను చదవడం ద్వారా ఉన్నతంగా ఎదగొచ్చు. జీవితాన్ని అద్భుతంగా మలుచుకోవచ్చు. దీన్ని గురువులు, తల్లిదండ్రులు కూడా గుర్తుంచుకొని పిల్లలను ప్రోత్సహించాలి. గ్రూప్ లైబ్రరీలు ఏర్పాటు చేయాలి. వాటి ద్వారా పిల్లల్లో చదివే అలవాటు పెంచాలి. పిల్లలు ఉదయించే సూర్యులు. ఉత్తేజాన్ని నింపే సమాజాన్ని ఏర్పాటు చేయాలి. గురువులు ఒక్కోసారి అలసిపోవచ్చు. గురువుతో తినే చిన్న దెబ్బలే జీవితంలో మనకు గుర్తుండిపోతాయి.

**మార్కుల కోసం కాదు... భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదవండి**

జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే వినూత్నమైన ఆలోచనలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదవాలి. తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో పుట్టిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ఎదిగారు. నేడు భారతదేశ రక్షణ క్షిపణి వ్యవస్థకు ఒక మూలస్తంభంగా మారారు. ఆయన చదువుకున్నది ఇంగ్లీష్ మీడియంలో కాదు... తమిళ మీడియంలో. మార్కులు కోసం కాకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదివితే ఇలాంటివి అద్భుతాలు సాధించవచ్చు.

**పిల్లలను బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దండి**

ఉపాధ్యాయులకు కూడా నా విన్నపం... దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలి. రేపటి సమాజం కోసం వారిని తయారు చేయాలి. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల చరిత్ర గురించి మా సోషల్ టీచర్ చెప్పిన పాఠాలు... నా గుండెల్లోకి బలంగా వెళ్ళాయి. ఆ పాఠాలే నాలో సామాజిక బాధ్యతను పెంచాయి. ఈ రోజు సమాజానికి ఇంత చేయగలుగుతున్నాం అంటే దానికి ఆనాడు పడిన బీజమే కారణం. ప్రతి విద్యార్థిలో నిగూఢంగా అద్భుతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని తల్లిదండ్రులు నిశితంగా గమనించాలి. పిల్లలు వారి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రోత్సహించడం, వారికి మంచి విలువలు బోధించి సరైన మార్గం చూపించడం తల్లిదండ్రుల బాధ్యత. బూతులు తిట్టే వ్యక్తుల మాటలు వినవద్దు. వాటి కోసం టీవీలు చూడవద్దు. సినిమాల పిచ్చిలో వారిని పడకుండా చూడాలి. సినిమా అనేది వినోదంలో ఒక చిన్న భాగం మాత్రమే. వారికి మన శాస్త్రవేత్తల చరిత్ర, వారు సాధించిన విజయాలు, సమాజంలో గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను పాఠాలుగా చెప్పి పెంచాలి. మీరు కూడా రేపు పెరిగి పెద్దయ్యాక వారిలా తయారవ్వాలని ప్రోత్సహించాలి. విద్యార్థుల ఆలోచన, ప్రవర్తన, వ్యక్తిత్వమే మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గుర్తించుకొని పిల్లలను పెంచాలి.

**గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపండి**

సమాజంతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. గంజాయి ప్రమాదం కాదు అని కొందరు మాట్లాడే స్థితికి వచ్చారంటే ... సమాజం ఎంత ప్రమాదకర స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో గంజాయిని రకరకాల పద్ధతుల్లో విస్తృతంగా వ్యాపించజేశారు. గంజాయిని చాక్లెట్లు, బిస్కెట్ల రూపంలోనూ వ్యాప్తం చేశారు. దానిపై ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల నడవడికపై ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు దృష్టిసారించాలి. గంజాయి, మాదకద్రవ్యాల బారినపడితే విద్యార్థులు భవిష్యత్తును కోల్పోతారు. కూటమి ప్రభుత్వం గంజాయి నిరోధంపై సీరియస్ గా దృష్టికి పెట్టింది. దీనికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలి. జ్ఞానం అనేది ఉన్నతమైనది, విస్తృతమైనది. దాని కోసం నిరంతరం విద్యార్థులు సాధన చేయాలి" అన్నారు. ఈ సమావేశంలో చిలకలూరుపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, గుంటూరు జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర క్రిస్టినా, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ బాషా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్లా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి రత్నజ్యోతి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులతో ఉప ముఖ్యమంత్రి మమేకం**

చిలకలూరిపేట స్థానిక శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మూడో మెగా పేరంట్ టీచర్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వచ్చిన పవన్ కళ్యాణ్ విద్యార్థులతో మమేకమయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిశీలించారు. స్కూల్ లైబ్రరీని పరిశీలించి విద్యార్థులకు అందుబాటులో ఉంచిన పుస్తకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలు, హ్యాండీక్రాఫ్ట్ చూసి మురిసిపోయారు. ఆటల్లో ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి బెంచ్ మీద కూర్చొని వారితో కాసేపు ముచ్చటించారు.

**హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పరిశీలన**

కూటమి ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తీసుకొచ్చిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును విద్యా శాఖ అధికారులు పవన్ కళ్యాణ్ కి చూపించారు. విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యలత, మేధో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగాల పరిస్థితి, ఆటల్లో రాణింపు తదితర కోణాల్లో పిల్లల సమగ్ర వికాసానికి సంబంధించిన అంశాలను ఇందులో నమోదు చేస్తున్నట్లు వివరించారు. పవన్ కళ్యాణ్ ప్రతి విద్యార్థి దగ్గరకు వెళ్లి వాళ్ల రిపోర్టు పరిశీలించి అభినందించారు.

## సీ. ఆర్. మీడియా అకాడామీ చైర్మన్ తో సమాచారశాఖ డైరెక్టర్ విశ్వనాథ్ భేటీ

(మొదటిపేజీ తరువాయి )

అకాడమీ నిర్వహణ పై పలు అంశాలపై చర్చించారు. డైరక్టర్ విశ్వనాథన్ కు సి.ఆర్.మీడియా కార్యాలయం వద్ద సెక్రటరీ వి. మణిరాం, మేనేజర్ ఎం. భాస్కర నారాయణ స్వాగతం పలికారు. సమావేశం అనంతరం కార్యాలయ సిబ్బంది ని డైరక్టర్ కు సెక్రటరీ మణిరాం పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్. శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి. శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలి రెడ్డి, ఆదిత్య లు పాల్గొన్నారు.



## 'కలలకు రెక్కలు' పథకంతో
# విదేశీ విద్యకు సహకారం








(మొదటిపేజీ తరువాయి )

శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పని చేస్తున్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదు.. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నాం. విద్యలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు క్లస్టర్ అప్రోచ్ ద్వారా ప్రయత్నిస్తున్నాం. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నాం. విదేశాలకు వెళ్లి టీచర్లు అధ్యయనం చేస్తున్నారు. టీచర్లను రిక్రూట్ చేయకుండా చదువు చెబితే అది బూటకమే అవుతుంది. ప్రభుత్వ టీచర్లను నియమించాం... చక్కటి చదువు చెప్పిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ దాన్ని సమర్ధంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం. ట్రాన్సఫర్లను పారదర్శకంగా నిర్వహించాం. పిల్లలకు అవసరమైన విద్యను అందిస్తాం... దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉంది.' అని సీఎం సూచించారు.

**విద్యార్థులు... వినూత్న ఆలోచనలు**

'ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక టీచరుకు 18 మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఒక టీచరుకు 25 మంది పిల్లలు ఉన్నారు. అంటే ప్రభుత్వ స్కూళ్లే బెటర్ అని అర్థమవుతుంది. స్కూళ్లకు ఇంత మంది టీచర్లను రిక్రూట్ చేశాం... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితి రావాలి. గతంలో టీచర్లను అవమానించారు... మద్యం షాపుల దగ్గర నిలబెట్టారు. టీచర్లను గౌరవించే బాధ్యత మాది... పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది. ఏపీ విద్యా రంగాన్ని దేశంలో నెంబర్ 1 చేయాలి. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసింది... మేం సరి చేస్తున్నాం. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాం... పిల్లలు అదరగొట్టారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నాం. ఏడో తరగతి నుంచి వినూత్నంగా ఆలోచించాలి. గ్రూప్ గా... వ్యక్తిగతంగా ఇన్నోవేషన్స్ చేసేలా ఆలోచన చేయాలి. ఇన్నోవేటివ్ గా ఆలోచించే వారిని జిల్లాల స్థాయిలో గుర్తిస్తాం. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో జరిగే ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. ఆ సదస్సుకు వివిధ ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తాం. పిల్లల ఆలోచనలు బాగుంటే వారి ప్రతిభను గుర్తించి రివార్డులు అందిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ సోలార్ ప్యానెళ్లు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేయాలి.'అని ముఖ్యమంత్రి సూచించారు.

**ఏపీలోని విద్యార్థుల బాధ్యత విద్యా శాఖ మంత్రిదే**

'మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నారనే విషయమాన్ని తెలుసుకునేందుకు నేను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదు... లోకేష్ కు చదువు చెప్పే టీచర్లతో నేను ఎప్పుడూ మాట్లాడలేదు. అంతా లోకేష్ తల్లి భువనేశ్వరీనే చూసుకునేవారు. కొన్ని అంశాల్లో లోకేష్‌కు ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించాం.. ఆ తర్వాత చక్కగా చదువుకున్నారు... ఇప్పుడు మంత్రి అయ్యారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్ ను నేను ఫోర్స్ చేయలేదు. వ్యాపారం మీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించాను. కానీ లోకేష్ రాజకీయాల్లోకి ఇష్టంతో వచ్చారు. విద్యా శాఖ చాలా కష్టంగా ఉంటుందని చెప్పినా... విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారు. దానికి అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. భువనేశ్వరి లోకేష్ ను స్టాన్ ఫోర్డ్ వరకు తీసుకెళ్లారు... ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్ దే.'అని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో యువత పాత్రే కీలకం.

(మొదటిపేజీ తరువాయి )






జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లితండ్రులు, టీచర్లు ఆత్మీయ సమావేశాలు పండుగ వాతావరణంలో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తు చేసేలా విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తులు పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థిని, విద్యార్థులేనని అన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్రకీలకం అని, దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థిని, విద్యార్థులదే అన్నారు. గత ఏడాది తల్లికి వందనం క్రింద 67.50 లక్షలు మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ 10 వేల కోట్లు అందజేశామని అన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశాలు విద్యార్థులు బంగారు భవిషత్తుకు పునాధి అన్నారు. గత సంవత్సరం లో తల్లితండ్రులు, టీచర్లు, విద్యార్థులు 2.28 కోట్ల మంది ఆత్మీయ సమావేశంలో పాల్గొని, గిన్నిస్ బుక్కులో రికార్డు నమోదు అయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాజకీయ నాయకులు ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశామన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం, విద్యకు సంబంధించిన సమావేశాలు, జాబ్ మేళాలు తప్ప మరే ఇతర కార్యక్రమాలు నిర్వహించ వద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామని అన్నారు. రాజకీయ కార్యక్రమాలకు, రాజకీయాలకు మన పిల్లలను దూరంగా ఉంచాలని హితవు పలికారు. విద్యతోపాటు నైతిక విలువలూ ముఖ్యమేనని, ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్ళినా మీరు చదువుకున్న పాఠశాలను మర్చిపోవద్దని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాలు ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ, నైతిక విలువలు సంబంధించినవి మాత్రమే ఉపాధ్యాయులు చెప్పాలని , ఇతర పనులు చెప్పవద్దని సూచించారు. 1 నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర స్టూడెంటు కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో డియస్ సి ద్వారా ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదని, మన ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులు తగ్గట్టుగా విద్యా బోధనకు 16,347 టీచర్లను నియమించామని అన్నారు. మహిళలను గౌరవించడం చిన్నవయస్సు నుండే నేర్పించాలని అన్నారు. బాలికలను, మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదని అన్నారు. ఎక్కడా కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జిల్లాలో జీరో శాతం నమోదుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, డివైఇవో డా.పి.యస్. సుధాకర్, తహశీల్దారు జి. బద్రు, యంపిడివో సి.హెచ్. రాఘవేంద్ర నాథ్, పురపాలక సంఘం కమీషనరు కె.పీరయ్య, మండల విద్యాశాఖ అధికారి డి.వర ప్రసాదు, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మండల వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నేరుసు నాగులు, ప్రధానోపాధ్యాయులు బొమ్మిశెట్టి అనురాధ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు వారి తల్లితండ్రులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు నాగలింగం కుటుంబానికి అండగా ఉంటాం

### మంత్రి అచ్చెన్నాయుడు హామీ

(మొదటిపేజీ తరువాయి )

తెలిపారు. నాగలింగం తనకు ఉన్న సుమారు 83 సెంట్ల వ్యవసాయ భూమితో పాటు మరో 3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని అరటి సాగు చేసేవారు. వ్యవసాయంతో పాటు, మండలంలోని ఇతర అరటి రైతుల నుండి పంటను కొనుగోలు చేసి బెంగళూరుకు ఎగుమతి చేసే ట్రేడింగ్ వ్యాపారంలో కూడా నిమగ్నమయ్యారు. అయితే 2021%-%2024 మధ్యకాలంలో అరటి పంటకు సరైన ధరలు పలకకపోవడం, ఎగుమతి చేసిన పంటకు చెల్లింపులు రాకపోవడంతో ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింది. అప్పులకు పెరిగిన వడ్డీలు, ట్రేడింగ్ వ్యాపారం పూర్తిగా నష్టాల్లో పడటం వల్ల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. కారణం ఏదైనా సరే, రైతన్నను ఆదుకోవడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అయితే, శవ రాజకీయాలకు అలవాటు పడిన వై.సీ.పీ నాయకులు%ౌ% ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన అప్పుల భాధలతో జరిగిన ఈ విషాద మరణాన్ని, అరటి పంటకు కిట్టుబాటు ధరలు రాకపోవడమే కారణమని వక్రీకరించి ప్రజల్లో అపార్థం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి హేయమైన రాజకీయ ప్రయత్నాలు తీవ్రంగా ఖండించదగినవి, సిగ్గుచేటు చర్యలు అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

### నగరంలో రెండు రోజులపాటు
# కృష్ణవేణి సంగీత నీరాజనం



(మొదటిపేజీ తరువాయి )
2025 ఎడిషన్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి. వెంకటేశన్ తెలిపారు.
గుణదలలోని పార్క్ హయత్ హొటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) ఆర్. వెంకటేషన్, ఆంధ్రప్రదేశ్ స్టార్ హొటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామి లు కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో 6 వ తేదీ ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంస్కృతిక కేంద్రంగా తరచుగా పరిగణించబడే విజయవాడ ఈ ప్రాంతానికున్న గొప్ప సంగీత వారసత్వాన్ని పురస్కరించుకొని సంగీత ప్రియులను అలరించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో శాస్త్రీయ కర్ణాటక సంగీతాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా 2025 సంవత్సరానికి తెలుగు సంగీత సంప్రదాయాల గొప్పతనం అనే థీమ్ సంగీత సంప్రదాయాలను హైలైట్ చేస్తుందన్నారు. హరికథ, సంకీర్తన, వీణా కచేరీలు, గాత్ర కచేరీలు, పంచరత్న కృతులు వంటి సామూహిక ప్రదర్శనలు ఉంటాయని, ప్రఖ్యాత సంగీత కళాకారులు, రాష్ట్రంతోపాటు, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సంగీత సంస్థలు నుండి విద్యార్థులు పాల్గొంటారన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం దాని సంగీత ప్రదర్శనలతోపాటు క్రాఫ్ట్ బజార్లు, చేనేత ప్రదర్శనలు, స్థానిక కళాకారులు, నేత కార్మికులు సమగ్ర సాంస్కృతిక ప్రదర్శనలు అందిస్తారన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం సంగీత ప్రియులను, విద్యార్థులను, సాంస్కృతిక ఔత్సాహికులను, వారసత్వం, భక్తి మరియు కళాత్మకత మరపురాని వేడుకలకు స్వాగతిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టార్ హొటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరా స్వామి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖలు, సాంస్కృతిక (సంగీత నాటక అకాడమీ), స్టార్ హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిస్తున్నామన్నారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చేతివృత్తులు, నేత కార్మికులకు ప్రోత్సాహకరంగా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే కృష్ణ వేణీ సంగీత నీరాజనంలో 98 మంది కళాకారులతో మొత్తం 18 కచేరీలు కనువిందు చేయనున్నాయని స్వామి తెలియజేశారు. తదనంతరం కృష్ణ వేణీ సంగీత నీరాజనం కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.

### గ్రామీణ ప్రజల ఆరోగ్యానికే
# కూటమి తొలి ప్రాధాన్యత










(మొదటిపేజీ తరువాయి )మంత్రి వై. సత్య కుమార్ తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు సంతమాగులూరు లో రూ.1.66 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగులూరు సచివాలయం %-% 2 ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. సంతమాగులూరుతో పాటు అద్దంకి, కొరిశపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని, వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. అదే విధంగా ఏల్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఏల్చూరులోనూ పీ.హెచ్.సీ నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

**దయాలసిస్, ఎయిడ్స్ రోగులకు అద్దంకిలోనే సేవలు....**

అడిగిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసిన సహచర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి గొట్టిపాటి, అద్దంకి పరిధిలో మంజూరు అయిన 38 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. సబ్ సెంటర్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సబ్ సెంటర్ల నిర్మాణానికి ముందుకు వచ్చే స్థల దాతల పేర్లను భవనాలకు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. అద్దంకి పరిధిలోని దయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా 5 పడకల దయాలసిస్ సెంటర్ తో పాటు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాన్ని కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తామని తెలిపారు. అద్దంకిలోని 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తామని మంత్రి చెప్పారు. ప్రజారోగ్యాన్ని వైసీపీ గాలికి వదిలేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు సచివాలయాన్ని కూడా సగం కట్టి వదిలేశారని, అదే విధంగా అత్యధిక ఆయకట్టు ఉన్న నాగార్జున సాగర్ అధికారులకు కూడా కనీసం కార్యాలయ భవనం లేకుండా చేశారని గత వైసీపీ ప్రభుత్వం పై ఆరోపణలు చేశారు.

**సీఎం, డీ.సీఎం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**

ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి ప్రజల కష్టాలు తీర్చేందుకు, ఇచ్చిన మాటకు కట్టుబడి అద్దంకికి ప్రత్యేక రెవిన్యూ డివిజన్ కేటాయించడమే కాకుండా, అద్దంకి నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు మరలా ప్రకాశం జిల్లాలో కలిపేందుకు తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుగు వెళ్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలకు ఏది అవసరమో దానిని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ కూడా అద్దంకి నియోజకవర్గానికి ఎంతో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీతో కూడా సత్య కుమార్ కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి, ఆ పరిచయాలతోనే వైద్య, ఆరోగ్య శాఖకు నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తున్నారని అభినందించారు.

**ఎలా చదువుతున్నారో తెలుసుకోవడానికే...**

విద్యార్థులు ఎలా చదువుతున్నారో, ఏ విధంగా స్కూల్ కు వస్తున్నారో తెలుసుకొని... వారిని అనుసంధానించడానికే మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి లోకేష్ ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారని తెలిపారు. డిఎస్సీ ద్వారా 16,300 మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేయడమే కాకుండా ప్రతి ఏడాది ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. అద్దంకి పరిధిలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్ విద్యార్థులకూ దాతల సహాయంతో సైకిళ్లను ఉచితంగా అందించామన్నారు. సంతమాగులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంటినెంటల్ కాఫీ అధినేత రాజేంద్ర ప్రసాద్ ఆర్థిక సహాయంతో 350 సైకిళ్లను, అసిస్ట్ సేవా సంస్థ ద్వారా 150 సైకిళ్లను శుక్రవారం అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేలా చర్యలు చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు ఎస్సీ హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన సౌకర్యాలు లేక మూత పడిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరలా దానిని ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో మెగా పీటీఎం 3.0







- పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**
“బడి పిలుపు %-% వికసిత్ ఆంధ్రకు మలుపు” అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (మెగా పేటీఎం 3.0) కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. అనేక ప్రభుత్వ స్కూళ్లలో జరిగిన ఈ కార్యక్రమాల్లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలల్లో నిర్వహించిన పిటీఎం 3.0 కార్యక్రమాలు ఒక పండగ లాగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శుక్రవారం నరసరావుపేటలో పిటీఎం 3.0 నిర్వహించిన పాఠశాలలు. 1. ప్రకాష్ నగర్ %-% తిలక్ మెమోరియల్ హైస్కూల్ , 2. క్రిస్టియన్ పాలెం 5వ వార్డు %-% శ్రీ అంబేద్కర్ మున్సిపల్ హైస్కూల్, 3. నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, 4. నరసరావుపేట మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, 5. శంకర్ భారతిపురం %-్గా% హైస్కూల్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చూపిన దిశానిర్దేశంలో ఆంధ్రప్రదేశ్ను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని అన్నారు.. ఈ మెగా పీటీఎం 3.0 కార్యక్రమం ద్వారా ప్రతి తల్లిదండ్రులతోనూ నేరుగా మాట్లాడి, వారి సలహాలు, సూచనలు తీసుకుంటున్నాం. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం ఒక్కటై పనిచేయాల్సిన సమయం ఇది. నరసరావుపేట నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలనూ అత్యాధునిక స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమాలకు వేలాది మంది తల్లిదండ్రులు హాజరై, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభ, ఇంగ్లిష్ మీడియం అమలు, డిజిటల్ తరగతులు, టాయిలెట్ల నిర్మాణం వంటి అంశాలపై ఎమ్మెల్యేతో సుదీర్ఘంగా చర్చించారు. మీ పిల్లలు రేపటి భారత పౌరులు... వారి కలలు నెరవేర్చే బాధ్యత మనందరిదీ అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఆర్ఎస్ఎఎస్టీఎఫ్
# సానిపాయ అడవుల్లో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు
## 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం




అన్నమయ్య జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4 : అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీ పరిధిలో ఎనిమిది మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి 12ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో. ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ బృందం స్థానిక ఎఫ్బీఓ ఎ. అంజ.నా స్వాతితో కలసి గురువారం అన్నమయ్య జల్లా సానిపాయ అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున రాయవరం సెక్షన్ చిన్నముచ్చురాళ్ల గుట్ట వద్దకు చేరుకోగా, అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని సమీపించడంతో వారు పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి చుట్టుముట్టారు. వారిని అధీనంలోకి తీసుకుని చుట్టుపక్కల పరిశీలించగా, 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు కల్లకురిచ్చి జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసిఎఫ్ జె శ్రీనివాస్ వారిని విచారించారు. సీఐ ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పదో తరగతి పేద విద్యార్థులకు
## అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్

(మొదటిపేజీ తరువాయి )
తాను ప్రాతినిధ్యం వహించే శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది. పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజును తానే స్వయంగా చెల్లించారు. ఒక్కొక్క విద్యార్థి రూ. 125 చొప్పున ఫీజును విద్యా శాఖకు చెల్లించాలి. దీని ప్రకారం రూ.2,60,875 మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా చెల్లించారు. వీటి వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారి సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియచేస్తూ ఉత్తర్వులిచ్చారు.బత్తలపల్లి, దర్మవరం, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లోని 41 ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి 2,087 మంది పదో తరగతి చదువుతున్నారు త్వరలో పబ్లిక్ పరీక్షలు రాయ బోతున్న విద్యార్థుల ఫీజును వారికి ప్రోత్సాహకరంగా, ప్రేరణగా ఉండేందుకు మంత్రి చిరు ప్రయత్నంచేశారని సన్నిహితులు తెలిపారు. లబ్ధిపొందిన వారిలో 1,096 మంది బాలికలు ఉన్నారు. మంత్రి చొరవను నియోజకవర్గ వాసులు స్వాగతిస్తున్నారు.

### వినియోగదారులకు
# వెంటనే సర్వీస్ ను అందించాలి

(మొదటిపేజీ తరువాయి )
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు త్వరితగతిన సర్వీసు ఇవ్వాలని, రెవెన్యూ కలెక్షన్స్ నూరు శాతం సాధించాలని, లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించాలని, ఫీడర్స్ అన్నీ బ్రేక్ డౌన్ లేకుండా నిరంతరంగా పర్యవేక్షించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశం లో డైరెక్టరు టెక్నికల్ మురళీ కృష్ణ యాదవ్, డైరెక్టరు ప్రాజెక్టు టీ వి ఎస్ న్ మూర్తి, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, సి. జి. ఎమ్ లు జివిఎమ్ లు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడినటువంటి విద్య తో ఉన్నత స్థానాలు సాధించవచ్చు



**యద్దపాడు డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**
లింగారావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాఠశాలకు వచ్చి తమ పిల్లల విద్యా సంబంధమైన అభివృద్ధిని ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి వివిధ సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించరు. సైన్సు, గణితము, క్రీడా సంబంధమైన కిట్లను ప్రదర్శించరు. మెగా పేరెంట్ మీటింగ్ సంబంధించి ప్రభుత్వం అందించిన వీడియోలను ప్రదర్శించగా విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించారు. ప్రముఖ మనోవైజ్ఞాన శాస్త్రా నిపుణులు టి సుగంధరావుచే మోటివేషన్ తరగతులు నిర్వహించడం జరిగింది. క్రమశిక్షణతో కూడినటువంటి విద్య ఉన్నత స్థానాలకు చేరుస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యత గా వ్యవహరించి మా పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా సుగంధరావ్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వి. రామిరెడ్డి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ షేక్ జాన్ సైదులు, గ్రామ సర్పంచ్ షేక్ కరిముస్ మహబూబ్ సుభాని, తోకల సత్యనారాయణ గ్రామ పెద్దలు కట్టా శ్రీహరి, నంబూరు తులసయ్య, గోగడ హరిబాబు, మురుకుట్ల శ్రీధర్ కుమార్, నంబూరు శివరామకృష్ణ, సాధినేని సుధీర్, ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు,, సి రవీంద్రనాథ్ రెడ్డి,, టీ విజయ సామ్యూల్, కె రమాదేవి, షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నూకేశ్వరి అమ్మవారి తిరుణాల ప్రారంభ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న -ఏ పి వి ప్ తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ నూకేశ్వరి అమ్మవారి తిరుణాల ప్రారంభ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని చింతలపాడు నూకేశ్వరి అమ్మవారి తిరణాలకు పక్క రాష్ట్రం నుండి కూడా పెద్దసంఖ్యలో భక్తులు హాజరవుతారని అన్నారు అనంతరం 3 రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలకు వచ్చే భక్తుల



కోసం చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించి పలు సూచనలు



చేశారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు, స్థానిక

## సుబాబులు ధర 6500/- తగ్గకుండా చర్యలు తీసుకోవాలి - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

**నందిగామ డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నందిగామ ఆర్డీవో గారికి సుభాబుల్ ధర తగ్గకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు గారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో సుమారుగా 50వేల ఎకరాల్లో సుబాబుల పంట సాగుతుందని ప్రస్తుతం సుబాబులు టన్ను 6,500 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. గత వారం రోజులుగా పేపర్ కంపెనీలు, వ్యాపారస్తులు కుమ్మక్కై 5800కు ధర తగ్గించి రైతులకు నష్టం చేకూర్చుతున్నారని అన్నారు. మార్కెట్ శాఖ అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారని అన్నారు. గత పది సంవత్సరాల క్రితం టన్నుధర 4400 రూపాయలు ఉండగా అప్పటినుండి ఇప్పటివరకు మార్కెట్ చెస్ అదే 4400కు వసూలు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లుతుందని అన్నారు. తక్షణం జిల్లా స్థాయిలో సుబాబుల్ కొనుగోళ్లపై రైతు సంఘ



ప్రతినిధులు, వ్యాపారస్తులు, పేపర్ కంపెనీ ప్రతినిధులు, మార్కెటింగ్ అధికారులు తో రివ్యూ మీటింగు ఏర్పాటు చేసి సుబాబులు టన్ను ధర 6,500 ఉండే విధంగా అగ్రిమెంట్ చేయాలని, అదే మొత్తానికి మార్కెట్ చెస్ వసూలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కమతంపుల్లారావు ,చనుమోలు సైదులు, వేల్పుల ఏసోబు ,సయ్యద్ ఖాసిం, సిఐటియు నాయకులు కె. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ 3.0 కార్యక్రమం..



**కొల్లిపర డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని అత్తోట గ్రామంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 3.0 కార్యక్రమానికి హాజరైన అత్తోట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ దాసరి నరసయ్య ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థులకు విద్యాశాఖలో తీసుకొస్తున్న విప్లవాత్మకమైన



మార్పులు వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పిల్లలకు తల్లితండ్రులు, బాల్యం నుండే పెద్దలను గౌరవించడం, దేశభక్తి, పెంపొందించే విధంగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ తరఫునుంచి మాక్ అసెంబ్లీ సమావేశాల కార్యక్రమంలో పాల్గొనడానికి ఎన్నికైన ఏకైక విద్యార్థిని శ్రీ కటిక అనూష ని సత్కరిస్తు 500 రూపాయల బహుమతిగా ఇస్తున్న అత్తోట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ దాసరి నరసయ్య మరియు అత్తోట గ్రామ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లోని పేద విద్యార్థులకు తులవ వీరయ్య గారు అనే కూటమి ప్రభుత్వ పార్టీ నాయకులు తన సొంత నగదుతో 15 మంది విద్యార్థినీ విద్యార్థులకు బట్టల పంపిణీ మరియు పెరేడ్ కార్యక్రమాల్లో ఉపయోగించుటకు ఒక మ్యూజికల్ డ్రమ్ముని బహుకరించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాంతి శ్రీ విద్యానికేతన్ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**అన్నవరం లక్ష్యం ప్రతినిధి...**

కాకినాడ జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం గ్రామంలో ఉన్నటువంటి శాంతి శ్రీ విద్యానికేతన్ నందు తల్లితండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శివగంగ వహించగా ప్రిన్సిపల్ రాయుడు మాట్లాడుతూ పిల్లలకు ఉపాధ్యాయులకు ఉన్న సత్సంబాంధాన్ని గుర్తుచేస్తూ తల్లితండ్రుల వద్ద కంటే పిల్లలు ఎక్కువ ఉపాధ్యాయుల వద్ద ఉంటారు కాబట్టి మా వంతు కృషి మేము చేస్తున్న మీరు కూడా ఇంటి వద్ద పిల్లలను క్రమశిక్షణ నేర్పాలని తెలిపారు అలాగే అది గురువు తల్లే కాబట్టి గుడ్ టచ్ బాడ్ టచ్ విషయం మీద పిల్లలకి అవగాహన నేర్పాలని అలాగే మగ పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకి ఇంటి వద్ద ఇచ్చిన హెూంవర్క్ ని సక్రమంగా పూర్తి చేయించే బాధ్యత తల్లిదండ్రులు దేనిని ఆయన అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మా దగ్గర చదువుకుని బయటికి వెళ్లి





ఉన్నతమైన జీవితాన్ని గడిపినప్పుడు తల్లిదండ్రుల కంటే ఎక్కువ మేమే ఆనందపడతామని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే కరస్పాండెంట్ సత్యనారాయణ మూర్తి కూడా తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ ఒమ్ము చేయమని పిల్లల ఉన్నతికి ఎక్కువగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాయుడు, కరస్పాండెన్స్ ఎడ్ల వెంకట సత్యనారాయణ , మురళీకృష్ణ, శివగంగ,శ్రీను ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ వీధులలో దీపోత్సవంలో పాల్గొన్న విక్కుర్తి. వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని అభిషేకంలో పాల్గొన్న విక్కుర్తి.



**అవనిగడ్డ డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానంలో మాడ వీధులలో అత్యంత పవిత్రంగా భావించే దీపోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,



కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మాడ వీధులలో నాలుగవ తేదీ గురువారం సాయంత్రం పౌర్ణమిని పురస్కరించుకొని అత్యంత పరమ పవిత్రంగా దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ దీపోత్సవం కార్యక్రమంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారు. పరమ పవిత్రంగా భావించే దీపోత్సవంలో విక్కుర్తి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని, దీపాన్ని



చేతపట్టి మాడవీధులలో భక్తి శ్రద్ధలతో దీపోత్సవంలో పాల్గొన్నారు. అలాగే శుక్రవారం ఉదయం విక్కుర్తి శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా తిరుమలలో అభిషేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిని శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా తమకున్న గత స్మృతులను పట్టాభి, శ్రీనివాసులు స్మరించుకుంటూ, కొద్దిసేపు మాట్లాడారు.

## ఘనంగా మెగా పీటీఎం...



**మంగళగిరి డిసెంబర్ 05 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి మూడో వార్డు గండాలయ్య పేట ఎంటీఎంసీ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం మూడవ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరిగింది. సమావేశానికి హెచ్ఎం ఎన్ సాంబశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా టీడీపీ శాశ్వత సభ్యులు డాక్టర్ తాడిబోయిన మహేష్ యాదవ్ హాజరయ్యారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థులకు డాక్టర్ యాదవ్ నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యా శాఖలో తీసుకొస్తున్న విప్లవాత్మకమైన మార్పులు వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పి భావి భారత పౌరులు తీర్చిదిద్దాలన్నారు. తల్లిదండ్రులు, బాల్యం నుండే పిల్లలలో పెద్దలను గౌరవించడం, దేశభక్తి పెంపొందించే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీవీ నాయక్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ గ్రౌండ్‌కు ఎల్ఈడి లైట్ల అందజేత మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో సేవా కార్యక్రమం





**మంగళగిరి డిసెంబర్ 05 ( లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు సహకారంతో నిడమర్రులోని బాబు జగ్జీవన్‌రామ్ యూత్‌కు వాలీబాల్ ఆడుకోవడానికి అవసరమైన 20 వేల రూపాయల విలువ గల ఎల్ఈడి లైట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. యువతలో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడానికి మంత్రి నారా లోకేష్ పలు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడా స్ఫూర్తి వైపు వెళ్లే విధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా సదుపాయాల విస్తరణ, యువ క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, క్రీడా సామగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. యువతలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు భావన పెంచే దిశగా ఈ చర్యలు దోహదం చేస్తాయని వారు పేర్కొన్నారు...యువత క్రీడా అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో కట్టెపోగు రాజీవ్, వాడకొప్పు ఆనంద్, కట్టెపోగు ఏసుబాబు, మహేంద్ర, రాజు, గోవర్ధన్, పౌలురాజు, వెంకట్, పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ బాలురఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ 3.0 కార్యక్రమం. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల.







**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట)డిసెంబర్-05**

తిరుపతి జిల్లానాయుడుపేట పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 3.0 కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆయనమాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థులకు విద్యాశాఖలో తీసుకొస్తున్న విప్లవాత్మకమైన మార్పులు వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పిల్లలకు తల్లితండ్రులు, బాల్యం నుండే పెద్దలను గౌరవించడం, దేశభక్తి, పెంపొందించే విధంగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత,మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ముత్యాలయ్య,హెచ్ఎం మంజుల,తెలుగుదేశం పార్టీ నాయకులు,విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణపవరం పీహెచ్ సి సిబ్బందిపై సస్పెన్షన్ వేటు ఇద్దరు డాక్టర్లతో పాటు పదిమంది సిబ్బందిపై చర్యలు



**నాదెండ్ల డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినగణపవరం పీహెచ్ సి కీ సుబంధించి ఇద్దరు వైద్యాధికారులు, 10 మంది సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాడియన్ బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తనిఖీకి వచ్చిన సమయంలో ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి డాక్టర్లతో పాటు సిబ్బంది కూడా వెళ్ళిపోయారు. విధి నిర్వహణలో ఉన్న ఇరువురు రువురు డాక్టర్లు ఒక డాక్టర్ సాయంత్రం నాలుగు గంటలకే విధి నిర్వహణ ముగించుకొని వెళ్ళిపోతాడు, రెండవ డాక్టర్ సిబ్బందికి డ్యూటీ చార్ట్ చేసి వెళ్ళవలసి ఉండగా డాక్టర్ నిర్లక్ష్యంగా డ్యూటీ చార్ట్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడంతో సిబ్బంది కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. అదే సమయంలో తనిఖీకి వచ్చినా కమిషనర్ కి తాళాలు వేసినట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేసి ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్ళిపోయి. నివేదికను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరువురు డాక్టర్లు ప్ర సాద్ నాయక్, కవిత అనసూయతో పాటు పదిమంది సిబ్బందిపై వైద్య ఆరోగ్యశాఖ సస్పెన్షన్ వేటు వేసినట్లు పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి తెలిపారు. వీరి స్థానంలో వివిధ ప్రాంతాల నుంచి డాక్టర్లను సిబ్బందిని డిప్టేషన్ పై నియమించినట్లు వారందరూ విధులకు హాజరైనట్లు రవి తెలిపారు.

# గురువుల సూచనలే విద్యార్థుల బంగారు భవిష్యత్తు

## మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర (బాబి)




**మంగళగిరి డిసెంబర్ 05 ( లక్ష్యం న్యూస్)**
ప్రతి విద్యార్థి గురువుల సూచనలు పాటించి నడుచుకుంటే వారికి బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకుడు రంగిశెట్టి నరేంద్ర (బాబి) పేర్కొన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న మునిసిపల్ స్కూల్(బి.ఆర్) లో శుక్రవారం మెగా టీచర్స్ – పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు మాటలు విని క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం పై మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, శివాలయం ట్రస్టు బోర్డు మెంబర్ సుఖమంచి గిరి, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడిగిరి సుధీర్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో టీచర్ మృతి



**చీరాల డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**
మండల పరిధిలోని ఈపురుపాలెం జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కోవిలకుంట్ల మేరీ థెరిసా రాణి గురువారం రాత్రి 9.30 గంటల ప్రాంతం లో గుండెపోటుకు గురై మరణించారు. ఉపాధ్యాయురాలి మరణంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవ్వారు వెంకట సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది, ఘన నివాళులర్పించారు. మృతురాలికి భర్త, కుమార్తె కుమారుడు ఉన్నారు.

# రెండు షాపులు సీజ్

- నరసరావుపేట ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ను తనిఖీ చేసిన ఎస్సీ కార్పొరేషన్ అధికారులు
- అద్దె బకాయిలు వెంటనే చెల్లించాలి ఎస్సీ కార్పొరేషన్ ఎఇఓ






**నరసరావుపేట డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ను తనిఖీలు చేసిన గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏ ఈ ఓ కె .రాజేందర్ కుమార్, ఏ ఈ ఓ వై. లోకాస్. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 26 ప్రకారం ప్రతి పట్టణంలో తనిఖీనిర్వహిస్తున్నా మని. నవంబర్ నెల నుండి డిసెంబర్ వరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అద్దె బకాయి ఉన్న షాపులను నెంబర్ 17, నెంబర్ 19 షాపులను సీజ్ చేసినట్లు తెలిపారు. మొత్తం నరసరావుపేటలో మొత్తం 64 షాపులు ఉన్నాయని ప్రతి షాపును తనిఖీ చేశామని బాకీలు ఉన్న ప్రతి షాప్ కు అద్దె చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బినామీలు ఖాళీ చేయాలని చనిపోయిన వారి పేరు మీద ఉన్న షాపులను తనిఖీ చేసి చూచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ గుంటూరు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్లికొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రగ్గుల పంపిణీ...






**నందిగామ:డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**
తొర్లికొండ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ కార్యక్రమముగా మున్సిపల్ కమిషనర్ చైర్మన్ అన్నారు శుక్రవారం స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో తొర్లికొండ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ కార్మికులకు 150 మందికి 150 రగ్గుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు ట్రస్టు ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకొని కొనియాడారు ప్రతి ఒక్కరు కూడా సేవ మార్గంలో నడవాలని కోరారు ట్రస్ట్ నిర్వాహకులు తొర్లికొండ వెంకట్రావు ను.వారు అభినందించారు ప్రస్తుత సమాజంలో నేను నా కుటుంబం అని మాత్రమే ఆలోచిస్తున్న రోజుల్లో ఇలా ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఘనమైన కీర్తిని సంపాదించుకోవడమేనని కొనియాడారు గత పది సంవత్సరాలుగా తొర్లికొండ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లతోపాటు వికలాంగులకు ట్రై సైకిళ్లు వృద్ధాశ్రమాల్లో కొన్నిచోట్ల రూములు ఏర్పాటు చేయటం స్కూల్ లలో బోర్లు వేయించడం పుష్కర సమయాలలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎన్నోచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తొర్లికొండ వెంకట్రావు, సీతారామయ్య,డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ,బండారు కేదార్నాథ్ శర్మ,మందడపు సీతారామయ్య,కోప్పుఅనంత సాయి, వై ఎస్ ఎన్ బాబు, నల్లని రాఘవ, ప్రకాష్. మోహన్. పులిపాటి లక్ష్మణరావు, మునుగంటి కామేశ్వరరావు, గోపు సుబ్రహ్మణ్యం, మారం అమరయ్య, పబ్బతి సీతారామ గుప్త, తుటారి కృష్ణ, ఎర్రగొర్ల లక్ష్మణ్, మురుమూరు శివ, రజియా బేగం, లక్ష్మీ, నవీన్, కొట్టే బద్రి, చల్ల గాంధీ, మారం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...




# నాలుగు గోడల తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మించబడుతుంది

## ఏ పి విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య





**నందిగామ డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**
పట్టణం నెహ్రూ నగర్ లో మండల పరిషత్ పాఠశాల నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల్లో పాల్గొన్న తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పండుగ వాతావారంలో ఈ పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు జరుగుతున్నందుకు ముక్య కారణమైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్యలోనే నిర్మించబడుతుందని విద్యార్థులు అందరూ చిన్ననాటి నుండే క్రమశిక్షణతో మెలగాలని ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని అన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన బట్టలు,బ్యాగ్ లతో పాటు ఆరోగ్యకరమైన భోజనం అందిస్తుంది ఈ ప్రభుత్వం.తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి తల్లుల అకౌంట్ లో నేరుగా 15000 రూపాయలు అందిస్తున్నామని ప్రైవేటు పాఠశాలలకి ధీటుగా ప్రభుత పాఠశాలల్లో విద్య అందుతుందని పిల్లలందరూ టెక్నాలజీని మన అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు తల్లితండ్రులు అందరూ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని కోరారు.. SPTP (స్టూడెంట్ ,పేరెంట్ ,టీచర్, ప్రభుత్వం ) అందరం కలిసి సమిష్టిగా కృషి చేస్తేనే మంచి సమాజం నిర్మించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి , కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు కొల్లిపర మండలంలో భూసేకరణ...!

**కొల్లిపర డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు మండలంలోని కొన్ని గ్రామాలలో నుండి వెళుతుంది. మండలంలోని మొత్తం ఐదు గ్రామాలలో నుండి ఔటర్ రింగ్ రోడ్డు వెళుతుంది. రింగ్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన కార్యరూపం దాల్చేందుకు ప్రభుత్వం ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క జాయింట్ కలెక్టర్ ఇన్చార్జ్ గా నియమించింది. మండలంలోని ఐదు గ్రామాలను తాకుతూ ORR వెళుతుంది. గుంటూరు జిల్లాలోని 11 మండలాల్లో 40 గ్రామాలను ORR టచ్ చేస్తూ వెళుతుంది. జిల్లాలో 190 కిలోమీటర్ల పాటు ORR ను నిర్మించనున్నారు. ఈ ORR ను 24,791 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం




నిర్మించింది. దీని నిర్మాణం కోసం 4,792 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించనుంది. 140 మీటర్ల వెడల్పు ఆరు లైన్ల రోడ్ల తో పాటు, సర్వీస్ రోడ్లను కూడా నిర్మించనుంది. ఈ ORR ను రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా నిర్మించనున్నారు. ఇక కొల్లిపర మండల విషయానికి వస్తే మండలంలోని అత్తోట, వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం గ్రామాల పరిధిలో ORR వెళ్ళనుంది. అత్తోట లోని 11 సర్వే నెంబర్లలో 10.86 హెక్టార్ల భూమిని, వల్లభాపురం లోని 32 సర్వే నెంబర్లలో 51.15 హెక్టార్ల భూమిని, దంతలూరు లో మూడు సర్వే నెంబర్లలో కలిపి 0.4 3 హెక్టార్ల భూమిని, మున్నంగి గ్రామంలో 63 సర్వే నెంబర్లలో 61 హెక్టార్ల భూమిని, కుంచవరం గ్రామంలో 45 సర్వే నెంబర్లలో 35 హెక్టార్ల భూమిని సేకరించనుంది. మొత్తంగా మండలంలో ఐదు గ్రామాల్లో కలిపి 153 సర్వే నెంబర్లలో 158.74 హెక్టార్ల భూ సేకరణ జరుగుతుందని ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. దీనికి సంబంధించిన నివేదికను అధికారులు

# మాతృభాషను మరుస్తున్న మనకు ఆదర్శం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

## జిల్లా కలెక్టర్ తెలుగు భాషాభిమానాన్ని కొనియాడిన పవన్ కళ్యాణ్!



**చిలకలూరిపేట డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**
పల్నాడు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాజీపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. తెలుగు భాషపై ఆమెకున్న అభిమానం, నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. చిలకలూరిపేటలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కృతికా శుక్లాజీ తెలుగు మాట్లాడుతుంటే, "మీరు ఇక్కడే పుట్టారా?" అని తాను అడిగానని తెలిపారు. "పక్కగుంటూరు-విజయవాడ ప్రాంతం వారేమో అనుకున్నాను, కానీ ఆమె 'లేదు, లేదు... మాది హర్యానా' అని చెప్పారు" అని తెలిపారు.

మన మాతృభాషను నేర్చుకోవడానికి మనం ఇబ్బంది పడుతుంటే, హర్యానా నుంచి వచ్చినప్పటికీ, ఆమె స్వయంగా తెలుగు నేర్చుకుని చక్కగా మాట్లాడుతున్నారని పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అభిమానానికి మరియు పిల్లలకు భాషను అర్థమయ్యేలా వివరించడానికి ఆమె పడుతున్న శ్రమకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇతర ప్రాంతాల వారికి మన మాతృభాషపై ఉన్న గౌరవంపై పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శనివారం 6-12-2025

# 22ఏ భూముల దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలి



- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచన
- అవనిగడ్డలో భూముల క్రమబద్ధీకరణ దస్తావేజులు, పట్టాల పంపిణీ

**అవనిగడ్డ: డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

22ఏ భూముల వారు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో జీఓ నెంబర్-30 ద్వారా ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి నివాసితులకు క్రమబద్ధీకరణ పట్టాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం కాగితాలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ముందుగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తాము వాటిని క్రమపద్ధతిలో పరిష్కారం చేస్తామని ప్రకటించారు. నలభై ఏళ్ళుగా నివసిస్తున్నా ఇంటి స్థలంపై ఎటువంటి హక్కు లేని పేదలను గుర్తించి, నలభై మందికి హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు అందించి వారికి హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ సమస్యను ప్రతినిత్యం తన దృష్టికి తీసుకువస్తూ వేగవంతమైన పరిష్కారం అందించడంలో కీలక పాత్ర వహించారన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేదలు తాము నివసించే భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా ఎలాంటి హక్కులు లేక ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి సమస్యలు గుర్తించి వారి భూములు క్రమబద్ధీకరించి హక్కులు కల్పించడంలో కీలక పాత్ర వహించిన జిల్లా కలెక్టర్ బాలాజీ సేవలు ప్రశంసనీయం అన్నారు. కలెక్టర్ బాలాజీ చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములైన తహసీల్దార్ నాగమల్లేశ్వరరావును, రెవెన్యూ కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. 22ఏ భూముల దరఖాస్తులు జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఆన్లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. అనంతరం పేదలకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతితో కూడిన బదిలీపై వెళుతున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు దంపతులను కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీడీఓ మరియాదేవి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్ లక్ష్యాన్ని ఏర్పరచుకోండి



**గుంటూరు డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**

ప్రతి విద్యార్థి డాక్టర్ కావాలనో, ఇంజనీర్ కావాలనో,టీచర్ కావాలనో, ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధనా దిశగా ,కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ అన్సారియా కోరారు. నగరం పాలెం స్టాల్ గర్ల్స్ హైస్కూల్లో శుక్రవారం, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. కలెక్టర్ అన్సారియా, ఐసిడిఎస్ పిడి ప్రసూన, డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్, చిన్నారులతో మమేకమయ్యారు .వారియోగా క్షేమాల గురించి తల్లిదండ్రులను ఆరా తీశారు. వారి అభ్యసన నైపుణ్య ప్రగతిని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులను హత్తుకుని వారి భావోద్వేగాలకు అనుగుణంగా ఆత్మీయంగా కలెక్టర్ మాట్లాడారు .చదువు విద్య జీవితానికి అత్యంత ముఖ్యమని స్నేహపూర్వకంగా, తల్లిలా ఆప్యాయంగా వారికి అర్థమయ్యేలా వివరించారు. భవిష్యత్తులో ఏం కావాలో ముందుగానే నిర్ణయం తీసుకొని ,ఆ దిశగా కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్, చిన్నారుల పట్ల చూపాల్సిన కరుణ ప్రేమ ఆప్యాయతలను తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గుర్తు చేశారు .నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు .బాలల బంగారు భవిష్యత్తు కోసం జిల్లా విద్యాశాఖ అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జూనియర్ కళాశాలల్లో కూడా ఈ సమావేశాలు నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగాటీనేజ్ విద్యార్థులకు సలహా సూచనలు అందించారు. లైంగిక వేధింపులకు ఎవరైనా పాల్పడితే తక్షణమే భయపడకుండా, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలపాలన్నారు . తద్వారా ఇటువంటి వేధింపులకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని చెప్పారు. బాలల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాలల్లో ఉత్తమ విద్యను ప్రభుత్వం అందిస్తుందని అన్సా రియాగుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు అవకాశాలను చార్ట్ రూపంలో ,అన్ని పాఠశాలలకు అందజేస్తామని ఆమె ప్రకటించారు.బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులు ,సమాజం మొత్తం మీద ఉందన్నారు. బాల్యంలోనే వివాహం జరిపితే మహిళా సాధికారికకు అర్థం లేకుండా పోతుంది అన్నారు .ప్రతి విద్యార్థి ని కనీసం డిగ్రీ వరకు చదువుకొని ,సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించి, చదువులో రాణించి, ఎదగాల్సిన అవసరం ఉందన్నారు .ఆ దిశగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేయాలని కలెక్టర్ అన్స రియా కోరారు.

# తక్షణమే రమాదేవికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**- నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే అరవిందబాబు అనుచరుల కనుసన్నల్లో అవినీతి అక్రమాల దందా**

**- ప్రభుత్వాసుపత్రి వర్గాలు మనుషుల్లా కాకుండా మృగాలుగా వ్యవహరిస్తున్నారు**

**- చిన్న ఆపరేషన్ జరిగిన రమాదేవి అనే మహిళ తొడలో సర్జికల్ బ్లేడును గుచ్చి వదిలేసిన ప్రభుత్వ ఏరియా వైద్యశాల డాక్టర్**

**- ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలి**

**- ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జరుగుతున్న అవినీతి దందాపై కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలి డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**







**నరసరావుపేట డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట లోని స్థానిక బాలయ్య నగర్ లో నివసిస్తున్న టి.రమాదేవి అనే మహిళకు చిన్న ఆపరేషన్ జరిగిన సమయంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల డాక్టర్ ఆమె తొడలో సర్జికల్ బ్లేడు గుచ్చి వదిలేసిన వ్యవహారంపై పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. నవంబర్ 26వ తేదీన స్థానిక బాలయ్య నగర్ లో నివసిస్తున్న టి రమాదేవి అనే మహిళకు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చిన్న ఆపరేషన్ నిర్వహించిన ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పేషంట్ తొడలో సర్జికల్ బ్లేడ్ ను గుచ్చి నిర్లక్ష్యంగా వదిలేయటం దారుణమైన అంశమని పది రోజుల నుంచి తొడ దగ్గర వాసి నొప్పి చేస్తుందని వైద్యశాల చుట్టూ తిరిగినా ఆసుపత్రి వర్గాలు స్పందించకపోవడం దారుణమైన అంశమని ఈరోజు ఆమె పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి ఎక్స్రే తీయించినప్పుడు ఆమె తొడ లో సర్జికల్ బ్లేడ్ గుచ్చుకొని కనపడిందని, ఇంత నిర్లక్ష్య పూరితంగా సర్జికల్ బ్లేడ్ ను పేషంట్ శరీరంలో వదిలేయటం ఘోరమైన అంశమని, శస్త్ర చికిత్స పూర్తయిన తర్వాత పేషెంట్ కు స్టెరిలైజేషన్ సర్టిఫికెట్ కూడా ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు ఇచ్చాయని, ఈ రమాదేవి అనే మహిళ ఆపరేషన్ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినప్పుడు ఆపరేషన్ చేయడానికి 2000 రూపాయలు డిమాండ్ చేశారని ,2000 రూపాయలు తీసుకొని సర్జరీ నిర్వహించడం జరిగిందని, ఆపరేషన్ జరిగే సమయంలో నొప్పి ఎక్కువగా ఉంది, బాధగా ఉందని చెబితే డాక్టర్ పేషెంట్ చెంప పైన రెండుసార్లు కొట్టడం జరిగిందని ఇది చాలా ఘోరమైన అంశమని సర్జరీ అనంతరం తొడ దగ్గర గుచ్చుకుంటుందని పేషెంట్ చెప్పిన వైద్యులు పట్టించుకోలేదని, ఇప్పటికీ పది రోజుల నుంచి ప్రతిరోజు ఆసుపత్రి చుట్టూ పేషెంట్ తిరుగుతున్న వైద్యులు ఎవరు స్పందించలేదని ఒక డాక్టర్ ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు సర్జికల్ బ్లేడ్ గాని ఇతర వస్తువులు గాని మిస్ అయితే వెంటనే అశ్రద్ధ చేయకుండా మిస్సయిన వస్తువులను వెరిఫై చేయాలని కానీ ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు ఈ విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, వార్డుబాయ్స్ కూడా 500 రూపాయలు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారని,

ఈ విధంగా పేదల వద్ద డబ్బులు చేసేయడం దారుణమైన అంశం, ఆసుపత్రి చైర్మన్ ఎమ్మెల్యే తో పాటు కార్లో తిరుగుతుంటాడని, ఈ శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ కూడా ఎమ్మెల్యే తో తిరుగుతుంటాడని ఈ ముగ్గురు మంచి స్నేహితులని, సదరన్ క్యాంపులో ఫిజికల్ హ్యాండీక్రాఫ్ట్ సర్టిఫికెట్ కోసం 25 వేల నుంచి 30 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని, ఈ వసూలు చేసిన డబ్బులో సగం డబ్బులు ఎమ్మెల్యేకు అందుతున్నాయని తీవ్రంగా ఆరోపణలు చేశారు. ఆసుపత్రిలో చిన్న చిన్న వస్తువులు కాటన్ మరియు ఇంజక్షన్లకు కూడా బయట మెడికల్ షాప్ నుంచి తెప్పిస్తున్నారని, ఈ మెడికల్ షాప్ వద్ద నుంచి వైద్యులు కమిషన్లు దండుకుంటున్నారని ,ఈ చిన్న ఆపరేషన్ (ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్) కేంద్ర ప్రభుత్వ పథకం అని ఈ పథకంలో ఆపరేషన్ చేసుకున్న పేషెంట్ కు 400 రూపాయలు ఆశా వర్కర్ కు 600 రూపాయలు ఇవ్వాలని ,కనీసం ఆ డబ్బులు కూడా పేషెంట్ కు ఇవ్వకుండా పేషంట్ దగ్గరే ?2000 వసూలు చేయడం దారుణమైన అంశం అని ,గత వైసిపి ప్రభుత్వ హయంలో ప్రతి చిన్న వస్తువు మరియు మందులు హాస్పిటల్ లోనే జగనన్న అందించారని, ఎక్కడా పేద వాళ్ళ దగ్గర ఒక రూపాయి కూడా ఎవరు వసూలు చేయలేదని, ప్రస్తుతం నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే అనుచరుల కనుసన్నులలో అక్రమాలు జరుగుతున్నాయని ,పేదలను దారుణంగా దోచుకుంటున్నారని ఇక్కడ ఎమ్మెల్యే ఒక వైద్యుడు అయినప్పటికీ ఎందుకు ఇంత నీచానికి పాల్పడుతున్నారని, ఎమ్మెల్యే రివ్యూ పెట్టి అక్రమాల మీద మాట్లాడాల్సింది పోయి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనీ ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో కోవిడ్ సమయంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 200 పడకల ఆసుపత్రి చేయడం జరిగిందని , అయినప్పటికీ ఇప్పుడు డాక్టర్లు మరియు సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై తక్షణమే కలెక్టర్ స్పందించి విచారణ చేయించి హాస్పిటల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేయించి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ను తక్షణమే సస్పెండ్ చేయాలని, రమాదేవి కి తక్షణమే నష్టపరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ ఇంటెన్సివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టర్ కి కూడా వినతిపత్రం సమర్పించనున్నామని ప్రస్తుతం ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న టి రమాదేవి ని తన హాస్పటల్లో చేర్పించుకొని తొడలో ఉన్న సర్జికల్ బ్లేడ్ ను తొలగించడం జరిగిందని, ఈ ఆపరేషన్ కొరకు పేషెంట్ వద్ద ఒక్క రూపాయి కూడా డబ్బులు వసూలు చేయకుండా ఉచితంగా చేశామని తెలియజేశారు. విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు పేషెంట్ మరియు పేషెంట్ బంధువులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తిమ్మాపురం విద్యార్థులు ఎంపిక



యడ్లపాడు డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్

రాష్ట్రస్థాయిలో వివిధ ప్రాంతాలలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీలలోతిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వారి వివరములు బి.ప్రవీణ్(సాఫ్ట్ బాల్) డి. సాగర్ బాబు (సాఫ్ట్ బాల్) వి. ప్రభాస్ (సాఫ్ట్ బాల్) కే.అనిల్(బేస్ బాల్)మల్లికార్జున(సాఫ్ట్ బాల్) ప్రవీణ్ బాబు (బేస్ బాల్) వి. ప్రభాస్ ( బేస్ బాల్) విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పావులూరి శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయుడు ఏ. వెంకటాద్రి నాయుడు, పి ఈ టి వి. వేమరెడ్డి, నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయు లు అభినందనలు తెలియజేశారు

# కిట్స్ లో 8 ,9 తేదీల్లో నేషనల్ టెక్నాలజీ ఈవెంట్



**గుంటూరు డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**

.నగరంలోని కిట్స్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 8 ,9 తేదీల్లో నేషనల్ టెక్నాలజీ ఈవెంట్-2025 నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కోయ సుబ్బారావు వెల్లడించారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని ఐకాన్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కి ట్స్ కో చైర్మన్ శేఖర్ ,ప్రిన్సిపల్ బాబు ,అరుణ తో కలిసి ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వ స్మార్ట్ ఇండియా%ష్టుఎస్ఫ్త్రశీఅ%, గ్రాండ్ ఫైనల్ నిర్వహణకు గాను, కిడ్స్ కళాశాల నోడల్ సెంటర్ గా ఎంపికైందన్నారు. ఇది తమ విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమని సుబ్బారావు అన్నారు. దేశవ్యాప్తంగా ఈవెంట్ కోసం మొత్తం 1,42,715జట్లు నమోదు చేసుకున్నయ న్నారు ఫైనల్ గా 1260 జట్లు ఎంపికయ్యాయన్నారు ,దేశం మొత్తం మీద 60 నోడల్ సెంటర్లు ఎంపిక కాగా, వాటిలో తమవిద్యాసంస్థ కూడా ఎంపిక ఇవ్వడం గర్వంగా ఉందన్నారు .ఈ గొప్ప అవకాశాన్ని తమ సంస్థకు కల్పించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు, సాంకేతిక విద్యాశాఖకు సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. 8 ,9 తేదీల్లో జరిగే ఈవెంట్ ను విద్యార్థులు, విద్యావేత్తలు అందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పులిగడ్డ గురుకులం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలి

- ఏపీఆర్ఎస్ మెగా పీటీఎంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు
- గురుకుల పాఠశాల పరిశీలించిన ఎమ్మెల్యే
- నారా లోకేష్ సహకారంతో డార్మెటరీ నిర్మాణానికి కృషి : ఎమ్మెల్యే





**అవనిగడ్డ: డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

ఉత్తమ ఫలితాలతో పులిగడ్డ గురుకుల విద్యార్థులు రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డ మండలం పులిగడ్డ గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన, పుస్తక ప్రదర్శన తిలకించారు. విద్యార్థులతో తెలుగు, సంస్కృతం, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో మాట్లాడించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు అనువైన వాతావరణం కల్పించే ధ్యేయంతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న మెగా పీటీఎం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. వచ్చే పరీక్షల్లో సాధించే ఫలితాల ద్వారా ఈ పాఠశాల పేరు రాష్ట్రంలో మారుమోగాలన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల ప్రవర్తన అనునిత్యం గమనించి వారి సక్రమ ఎదుగుదలకు బాధ్యత వహించాలని సూచించారు. విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలతో పాటు, లైబ్రరీలోని పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు. ప్రతి విద్యార్థి మాతృ భాష పట్ల మమకారం పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు నూతన డార్మేటరీ నిర్మాణానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి ఆయన సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గురుకుల పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితి మెరుగు పర్చాలని పంచాయతీ ఈఓకు సూచించారు. అనంతరం డార్మెటరీ గదులు, వంట గది, గురుకుల ప్రాంగణం, పరిసరాలు పరిశీలించారు. ఆహారం వండే సిబ్బంది శ్రద్ధగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంపీడీఓ మరియాదేవి, ఎంఈఓలు శివశంకర్, అన్నపరెడ్డి పిచ్చియ్య, ప్రిన్సిపాల్ జాన్ కనపర్తి, సమగ్ర శిక్ష ఏఎంఓ రెడ్రౌతు శ్యాం సుందర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ దివి శ్రీను, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈఓ అనిత, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.శ్రీనివాస్, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా ఎన్.సీ.సీ కాడెట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎమ్మెల్యేకు గౌరవ వందనం సమర్పించిన స్వాగతం పలికారు.

# విద్యార్థులతో మంత్రి మనోహర్ ఆత్మీయ భోజనం





తెనాలి డిసెంబరు 5 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉత్తమ ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు, చదువుతున్న విద్యాసంస్థలకు, గౌరవం తీసుకురావాలని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంగలకుదురు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, విద్యార్థులతో కలిసి ఆయన ఆత్మీయ భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి రైతులు స్వచ్ఛందంగా పండించిన ధాన్యాన్ని సేకరించి, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, అన్నారు. స్కూలుకు పంపిస్తున్న ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని, 25 కిలోల బ్యాగులు చొప్పున క్యూఆర్ కోడ్ ద్వారా అందజేస్తుమని, సంబంధిత సిబ్బంది, ఆ కోడ్ ను గుర్తించి దిగుమతి చేసుకోవాలని,కోడ్ ఉండటంవల్ల, అవకతవకలు జరిగే అవకాశం లేదని, అన్నారు. విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తున్నామని, ఆయన అన్నారు. ఈ సందర్భంగా 38 లక్షల 68 వేల రూపాయలతో నిర్మాణం చేసిన స్కూల్ బిల్డింగ్ ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సబ్ కలెక్టర్ సంజన సింహ,డిఓ కుసుమ శ్రీదేవి, సమగ్ర శిక్షణ అధికారిణి పద్మావతి, డిఇఓ సి.వి. రేణుక, గ్రామ సర్పంచ్ యు రాజలక్ష్మి, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి తరగని సంపద : ప్రత్తిపాటి

**–డ్వాక్రా, మెప్మా మహిళల ఆరోగ్య రక్షణకోసం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి సురక్ష పథకాన్నిలాంఛనంగా ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**






**చిలకలూరిపేట డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఉచిత వైద్యసేవలు, ఉచిత పరీక్షల్ని సఖి సురక్ష పథకం కింద అందిస్తున్నారని, కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని ఉచిత వైద్య పథకాల్ని కూడా దీనికి అనుసంధానించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. సమాజ ఆర్థిక ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్న డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని, వారికోసమే మెప్మా విభాగం ఉచిత వైద్య సేవలు..పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సఖి సురక్ష వైద్యసేవా, పరీక్ష కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. డ్వాక్రా, మెప్మా విభాగాల్లోని 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు సఖి సురక్ష పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయక్తంగా అందిస్తున్న ఉచిత వైద్యసేవల్ని వారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఈ వైద్య సేవలు అందిస్తున్నారని, ఏపీలోని 3 లక్షల మంది డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి తరగని సంపదని. వారు ఉత్సాహంగా పనులు చక్కబెడితేనే ఇల్లైనా, సమాజమైనా, రాష్ట్రమైనా బాగుంటాయన్నారు. అన్నిరకాల దీర్ఘకాలిక, సాధారణ వ్యాధులు.. ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ పథకం సేవలు వినియోగించు కోవాలన్నారు. త్వరలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సంజీవని ఆరోగ్యయాప్ లో తాజాగా సేకరించిన మహిళల ఆరోగ్య సమాచారాన్ని పొందుపరచాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి, మెప్మా సిఏయం అరిఫా సుల్తానా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వపై విమర్శలు చేసే నైతికత వైసీపీకి లేదు

- తీరు మార్చుకోనీ జగన్ ఒక దొంగల ముఠా నాయకుడు
- పరకామణి కేసులో జగన్ ఏ-1 ముద్దాయి
- ఆరేపల్లి గ్రామంలో రైతన్న మీకోసం లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**నరసరావుపేట రొంపిచర్ల మండలం డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::** గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక అక్రమాలు, అన్యాయాలకు తెరపడుతున్నాయని, ముఖ్యంగా పరకాలమణి దొంగతనం కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంచలన ఆరోపణలు చేశారు.రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి కేసు, తిరుమల హుండీలో దాచిన భక్తుల దక్షిణాల దొంగతనం మరియు దుర్వినియోగం సంబంధించిన సంచలన కేసులో జగన్మోహన్ రెడ్డి ఏ-1 నిందితుడిగా ఉన్నాడని అన్నారు. ఆయన బంధువులు, మాజీ టీటీడీ అధికారులు కూడా ముఖ్య నిందితులుగా ఉన్నారన్నారు. ఇంత పెద్ద కేసు ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ నాయకత్వం ఇంకా తీరు మార్చుకోలేదు. దుర్మార్గపు ఆలోచనలతోనే ముందుకు సాగుతోంది. అలాంటి ఆలోచనలు ఉంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరు. అందుకే 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు" అని డాక్టర్ అరవింద బాబు ధ్వజమెత్తారు. గత వైఎస్సార్సీపీ పాలనలో గోవా మద్యం, కల్తీ మద్యం బలవంతంగా అమ్మించి ఎంతో మంది ప్రాణాలు బలిగొన్నారని, అనేక కుటుంబాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం సరఫరా చేస్తుంటే, దానిపై కూడా వైఎస్సార్సీపీ బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరేపల్లి గ్రామంలో గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, గంజాయి కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు పెట్టారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామంలో శాంతి నెలకొని, ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో గడపగడపకు తిరిగిన ఎమ్మెల్యే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరంగా రైతులకు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులు చంద్రబాబు.. పవన్ కల్యాణ్ : ప్రత్తిపాటి

















- మెగాపీటీఎం గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించడం మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనం.
- నియోజకవర్గ మరియు పాఠశాలల సమస్యల పరిష్కారంపై ఉపముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలి.
- రాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా సుస్వాగతం సినిమా చూసి, ఆయనతో సినిమాచేయాలని వెళ్లి కలిస్తే వెంటనే ఓకే అన్నారు.
- పవన్ కల్యాణ్ రాకతో చిలకలూరిపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది.
- పవన్ కల్యాణ్ సూచనతో ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు ఆటస్థలం కేటాయింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థుల కోరిక నెరవేరుస్తానన్న ప్రత్తిపాటి.
- మెగా పీటీఎంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్** కోట్లాది అభిమానుల గుండె గుడిలో కొలువైన కథానాయకుడు, క్రమశిక్షణ, రుజువర్తన, అంకితభావం కలగలసిన ఆత్మీయుడు, రాజకీయ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని, ఆత్మగౌరవం.. ఆత్మవిశ్వాసం... ఆత్మీయత..అభిమానాల కలబోత ..అహంకారం ఏమాత్రం లేని వ్యక్తిత్వం ఆయన సొంతమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇప్పుడు విద్యాభ్యాసం పూర్తిచేసుకునే ప్రతి విద్యార్థికి భవిష్యత్ లో వారికోసం ఉద్యోగాలు ఎదురుచూసేలా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి మోదీ సహాయసహకారాలు ఉండటం రాష్ట్రప్రజల అదృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం 3.0 (ఉపాధ్యాయులు..తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం) లో ప్రత్తిపాటి మాట్లాడారు. మెగాపీటీఎం 1.0 డిసెంబర్ 7, 2024న జరిగిందని, 2.0 జూలై 05, 2025న నిర్వహించుకున్నామని, ఇప్పుడు జరుపుకుంటున్న 3.0 విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకురానుందని ప్రత్తిపాటిచెప్పారు. ఈ పీటీఎం కార్యక్రమం గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకోవడం విద్యాశాఖ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనమన్నారు. పవన్ కల్యాణ్ రాకకోసం చిలకలూరిపేట ప్రజానీకం ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురు చూస్తోందని, ఆయన రాకతో ప్రజల కలలు నెరవేరాయన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పవన్ కల్యాణ్ విశేష కృషి చేస్తున్నారని, పల్లెపండుగ కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు, పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహానాయకుడు పవన్ కల్యాణ్ అని ప్రత్తిపాటి చెప్పారు. స్వర్ణాంధ్ర సాధనకోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కుడిభుజంలా అండగా నిలుస్తున్నారని, వారిద్దరూ రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులని ప్రత్తిపాటి కొనియాడారు.

## పీటీఎంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్ని లోకేశ్ విద్యారంగ ప్రగతిలో భాగస్వాముల్ని చేశారు

విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా మంత్రి లోకేశ్.. గత పాలకుల నిర్లక్ష్యం..విధ్వంసానికి గురై భ్రష్టుపట్టిపోయిన రాష్ట్ర విద్యారంగాన్ని చక్కదిద్ది పూర్వవైభవం తీసుకొచ్చా రని ప్రత్తిపాటి చెప్పారు. నేటి విద్యార్థులు రేపు ఉన్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు తీసిపోని విధంగా విద్యాభ్యాసం అందేలా చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విద్యావ్యవస్థపై గొప్ప నమ్మకం కలిగించి, విద్యారంగ ప్రగతిలో వారిని భాగస్వామ్యుల్ని చేశారన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేలా .. తమ బిడ్డల భవిష్యత్ పై వారు ఆందోళన చెందకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగంతో పాటు.. రాష్ట్రంలోని అన్ని రంగాలు దేశం గర్వించే స్థాయిలో వృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ల నాయకత్వం ఏపీకి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తిచేసుకునే నాటికి వారికోసం ఉద్యోగాలే ఎదురు చూసే పరిస్థితి కూటమిప్రభుత్వం వల్లే ఉంటుందన్నారు.

## ఐఏఎస్ కృష్ణ తేజ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారు..

పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ ఈ ప్రాంతవాసేనని, ఆయన సాధారణ పాఠశాలలో చదివి ఐఏఎస్ అవ్వడం నిజంగా చిలకలూరిపేట ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. కృష్ణతేజ పూర్వీకులు వందలకోట్ల ఆస్తుల్ని ప్రజలకోసం ఉదారంగా త్యాగం చేశారని, అలాంటి గొప్ప కుటుంబం నుంచి వచ్చిన అధికారి.. నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ నియోజకవర్గం నుంచి భాస్కరుడు, ముద్దనపల్లి సాంబశివరావు, కృష్ణతేజ లు ఐఏఎస్ లు సాధించడం.. మాకెంతో గర్వకారణమన్నారు.

## పవన్ కల్యాణ్ సినిమాచూసి, ఆయనతో సినిమా చేయాలని నిర్ణయించుకున్నా

రాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా 1998లో సుస్వాగతం సినిమా ప్రివ్యూ షో చూసిన తాను.. ఆ ఉత్సాహంతో నిర్మాతగా పవన్ తో సినిమా తీయాలని భావించి వెళ్లి ఆయన్ని కలిసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. దర్శకుడు భీమినేని శ్రీనివాసరావు, తాను వెళ్లి పవన్ కలిసి మా ఆలోచన చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారని..ఈ విషయం ఇప్పటివరకు చిలకలూరిపేట వాసులకు కూడా తెలియదని ప్రత్తిపాటి తెలిపారు.

## గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందిస్తానన్న పవన్ గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలు

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ చిన్నారుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని. పిల్లల్లోని బెరుకు, ఆందోళన తొలగిపోయి.. వారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రేమగా, స్నేహంతో మెలగాలన్న ఆలోచనతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వంలో ఏనాడైనా ఇలాంటి కార్యక్రమం జరిగిందా అని ప్రత్తిపాటి విద్యార్థుల్ని.. తల్లిదండ్రుల్ని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇలాంటి ఆలోచన గతపాలకులు చేయలేదని, వారికి అసలు అలాంటి పరిణితే లేదన్నారు. తమ పిల్లల భవిష్యత్ ఎలా ఉండనుందో తల్లిదండ్రులు పాఠశాల విద్యాభ్యాసంలోనే వారిపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన వాటిని పవన్ కల్యాణ్ కు తెలియచేశానన్న ప్రత్తిపాటి.. పిల్లలకోసం మంచి గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందచేస్తానన్న ఆయన గొప్ప మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఉపముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు అవసరమైన ఆటస్థలం కేటాయింపునకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. సభా కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రత్తిపాటి.. విద్యార్థులు. ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేశారు.

# విద్యార్థులు గురువులు చెప్పే మాటలు విని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. నందిగం శ్రీనివాసరావు





**నాదెండ్ల డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్ :**మండలం ఎండుగుంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండుగుంపాలెం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు గురువులు చెప్పే మాటలు విని తమ భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని , ప్రతి ఒక్కరూ పెద్దలను గౌరవించాలని, చదువుల్లో పోటీతత్వం తో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ముఖ్య అతిథి శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది 7,8,9,10 తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎండుగుంపాలెం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరపున నగదు ప్రోత్సాహాలు అందించారు, కార్యక్రమం లో టీడీపీ నాయకులు గట్టినేని రమేష్, విద్యాకమిటి చైర్మన్ గట్టినేని అపర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి అహ్మద్, గ్రామ పెద్దలు నందిగం మస్తాన్ స్వామి, నందిగం సాంబయ్య, ఎర్రమనేని సుబ్బారావు పలువురు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామ సచివాలయం సిబ్బంది, హెల్త్ డిపార్ట్ మెంట్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించారు.

# బాలల భవిష్యత్తుకు బంగారు బాట-ఎమ్మెల్యే కొండయ్య





**చీరాల డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**

చేయి చేయి కలుపుదాం.. బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.. భావి భారతాన్ని నిర్మిద్దాం అని చీరాల ఎమ్మెల్యే కొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా ఆయా విద్యా సంస్థలలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరైయ్యారు. ముందుగా వేటపాలెం మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహించిన మెగా పి.టి.యం 3.0 కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ఏ పని చేసినా తప్పనిసరిగా తమ తల్లి తండ్రులకు చెప్పి చేయాలన్నారు.పిల్లల ఆరోగ్యం , చదువు పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సైన్స్ ఎగ్జిబిషన్ ల్యాబ్ ను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, ద్వారా విద్యార్థులకు రుచికరమైన పోషకాహారం, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాల్లో ?15,000 నేరుగా జమ చేయటం తమ ప్రభుత్వానికి విద్యాభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి తార్కాణం అన్నారు. ముఖ్యంగాపిల్లల మొబైల్ ఫోన్లు వాడకంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రతి తల్లిదండ్రులు నెలకు ఒకసారి స్కూల్ లేదా కాలేజీకి వచ్చి తన పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ డే కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు.ముందుగా విద్యార్థినిలతో ముఖాముఖీ జరిపిన ఎమ్మెల్యే, అనంతరం మాట్లడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు, వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు ఆప్కో ఛైర్మన్ సజ్జ హేమలత గారు చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు గారు కూటమి నాయకులు వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతానికి రాజీలేని సంక్షేమం







**- కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు..!**
**- పేరెంట్స్,టీచర్స్ మీట్ లో ఎమ్మెల్యే జూలకంటి.**
**దుర్గి : 05 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**

కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా బలోపేతానికి రాజీలేని సంక్షేమం అమలౌతుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జూలకంటిని ఉపాధ్యాయులు విద్యార్థులు సాధరంగా ఆహ్వానించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, మెడికల్ క్యాంపును పరిశీలించారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దటంలో బాధ్యతారాహిత్యం తగదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు. చరిత్ర చాటి చెప్పేలా దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. పాఠశాలల మౌలిక వసతులకు గతంలో ఎన్నడూలేని విధంగా నిధులు కేటాయించి, మౌలిక వసతులను పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. నైతిక విలువలతో విద్యార్థులు విద్యలో ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల బాటలు వేస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్ & ఎన్ కళాశాలలో ఘనంగా జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0

**నరసరావుపేట డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట లోని శ్రీ సుబ్బరాయ %డ% నారాయణ కళాశాల ఆడిటోరియంలో గవర్నమెంట్ వారి ఆదేశాలకు అనుగుణంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 ను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్ సుధీర్ తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్, సెక్రటరీ %డ% కరస్పాండెంట్ మరియు నరసరావుపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి.శ్రీనివాస సాయి నిర్వహణలో జరిగింది. కపలవాయి విజయ కుమార్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాదు, వారికి వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా మారేందుకు అవసరమైన వాతావరణాన్ని అందిస్తోందనీ, తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలు మా విద్యా విధానాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయిని అన్నారు. నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ విద్యార్థి జీవితం చాలా విలువైనదనీ, మంచిని నేర్చుకుని, సంతోషకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానని తెలియచేశారు. ఈ కార్యక్రమమానికి అతిదిగా పాల్గొన్న ఫ్యామిలీ కౌన్సిలర్ కె. హేమ విద్యార్థులతో మీరు మిగిలిన విద్యార్థులకి సహాయం చేసి ముందుకు సాగాలనీ, మీరు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని, మంచి విద్యార్థులుగా మెలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల హెూలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం, మొక్కలు నాటడం, తల్లికి వందనం (పాద సేవ) చేయడం, పూర్వ విద్యార్థుల స్పందన, పేరెంట్స్ రిమార్క్స్ లను చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు, చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల కమిటీ వారు అనేక




బహుమతులు అందచేసిన అనంతరం విధ్యారినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందిరిని అలరించాయి. విద్యార్థుల కోలాహలం నడుమ కార్యక్రమం జయప్రదంగా నిర్యాహించబడింది. కార్యక్రమం జయప్రదం కావడానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ తోడ్పాటు అందించారు.

# రాయచోటిని జిల్లా కేంద్రంగా నిలబెట్టిన చారిత్రాత్మక నిర్ణయానికి పట్టణంలో మంత్రికి జేజేలు



**మంత్రి మంటుపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల జేఏసీ**

**- ప్రైవేట్ విద్యాసంస్థల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిను'థ్యాంక్యూ సీఎం సార్' సభకు అపూర్వ స్పందన**
**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని**
**- ఘనంగా సన్మానించిన జిల్లా సాధన సమితి అధ్యక్షుడు నాగిరెడ్డి,ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి కన్వీనర్ డాక్టర్ పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి లు**
**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

నన్ను ఆదరించిన రాయచోటి నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.రాయచోటిని జిల్లా కేంద్రంగా నిలబెట్టినందుకు మంత్రి మండిపల్లికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రైవేట్ విద్యాసంస్థల జెఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభను ఘనంగా నిర్వహించారు.ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాయచోటికి జిల్లా కేంద్ర హెూదా ఇవ్వడానికి అన్ని అర్హతలు, అన్ని ప్రమాణాలు ఉన్నాయని పేర్కొన్న మంత్రి,ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిజం చేసి,జిల్లా కేంద్రాన్ని రాయచోటిలోనే కొనసాగించడం ప్రజల ఆశయానికి గౌరవం అని అన్నారు. 10 వేల మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ మహా ర్యాలీ చెక్ పోస్ట్ శివాలయం నుంచి నేతాజీ సర్కిల్ వరకు కోలాటాలు,చెక్క భజనలతో గొప్ప ఉత్సాహంతో సాగింది.నినాదాలతో యువత సందడితో రాయచోటి పట్టణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

**ప్రైవేటు విద్యాసంస్థల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ**

రాయచోటిని జిల్లా కేంద్రంగా కాపాడడంలో మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి చేసిన కృషి అపారమైందని,ఆయన ముందడుగు వల్లే ప్రజల ఆకాంక్ష నెరవేరిందని తెలిపారు.అనంతరం మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు నాగిరెడ్డి,మదన మోహన్ రెడ్డి లు ఘనంగా సత్కరించగా,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ టిడిపి నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,మౌర్యా రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి,టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ,నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు,జనార్దన్,జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ రాజారెడ్డి,బిట్స్ భాస్కర్, సాయి ఇంజనీరింగ్ సుధాకర్ రెడ్డి,షిరిడీ సాయి చలమారెడ్డి,శ్రీహరి డిగ్రీ కళాశాల రాజశేఖర్,భారతి విద్యామందిర్ వెంకట్రామిరెడ్డి,వశిష్ఠ ప్రభాకర్,ఎస్.వి విద్యామందిర్ రమణారెడ్డి,ఐ కె స్కూల్ ఇషాక్,ప్రభుత్వ,ప్రయివేట్ కళాశాలల విద్యార్థులు,వైద్యులు డా లక్ష్మీ ప్రసాద్,డా చింతల అరుణ్,డా ప్రభాకర్ రెడ్డి,డానారాయణరెడ్డి,డా కేతిరెడ్డి సాయి కృష్ణారెడ్డి ,ప్రముఖ న్యాయవాదులు,రోటరీ క్లబ్ కూనా కృష్ణ దేవరాయలు,పెట్రోల్ బంక్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో బీజేపీ నాయకుని పర్యటన




**గిద్దలూరు డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ పి వి శివారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా గిద్దలూరు అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. రానున్న పంచాయితీ ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్డీఏ కూటమి తరపున పోటీలో ఉన్న వారిని ఎన్నికల్లో గెలిపించాలని శివారెడ్డి బీజేపీ శ్రేణులను కోరారు. ప్రతీ కార్యకర్త, నాయకులు కలిసి చిత్తశుద్ధితో పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పిశెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నరాలు శ్రీనివాస్ రెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, %ాఖ% ఖాదర్ వలీ దూదేకుల బాదుల్లా మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రూ. 53,778 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



విజయపురిసౌత్ : 05 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన విజయపురిసౌత్ లోని గౌడ బజారుకు చెందిన వినుకొండ సిద్ధ శ్రీ కి మాచర్ల ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో రూ. 53,778 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి శుక్రవారం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు పేదలకు అండగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆడెపు కోటయ్య,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పులరాజు, రావుల శ్రీను, రామ్ చంద్, మస్తాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాంతాలాభివృద్ధితోనే ప్రగతి

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






దుర్గి : 05 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్):ప్రాంతాల అభివృద్ధితోనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రూ. 70 లక్షలు విలువ చేసే సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లకు శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమతాటిపై ముందుకు తీసుకుపోతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాటుపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

## తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సహృద్భావ సంబంధాలు ఉండాలి. ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్









**చిలకలూరిపేట డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సహృద్భావ సంబంధాలుండాలి. వారి మధ్య ఎంతటి మంచి వాతావరణం ఉంటే పిల్లల్లోనూ అట్లాంటి పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అవసరం. మీ వ్యక్తిత్వం లేదా చదువు విషయాల్లో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్ గా తీసుకోవల్సిన అవసరం లేదు. అవి మనం ఆకాశమంత ఎదిగిన తర్వాత గురువు ఆశీర్వాదాలుగా గుర్తుండిపోతాయ'ని ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ చెప్పారు. పాఠశాలల్లోని విషయాలను కూడా రాజకీయం చేసేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని, ఇటీవల పిఠాపురంలో జరిగిన చిన్న సంఘటనకు రాజకీయ రంగు పులిమి చిన్నారులను దానిలోకి లాగే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల పెద్దలు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేలాది ఎకరాలను కొల్లగొట్టే ఘనులు ఉన్న సమాజంలో పిల్లలకు ఆడుకోవడానికి పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో భాగంగా చిలకలూరిపేట శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేటి రోజుల్లో విభిన్న సృజన అనేది ప్రతి విద్యార్థికి అవసరం. గురువులు కూడా కేవలం విద్యార్థులను జీతగాళ్ళగా తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, దేశానికి పనికొచ్చేలా తీర్చిదిద్దాలి. పిల్లల్లోని సృజనను గుర్తించి వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి. కేరళ తరహాలో విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతరం సమన్వయం చేసుకునేలా ముందుకు సాగాలి. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు మీద అందరికీ అవగాహన ఏర్పడుతుంది. విద్యార్థి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. వాటిని ఎలా ఉపయోగించుకోవాలని తెలిపారు.పల్నాడు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాజీపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. తెలుగు భాషపై ఆమెకున్న అభిమానం, నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.చిలకలూరిపేటలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కృతికా శుక్లాజీ తెలుగు మాట్లాడుతుంటే, "మీరు ఇక్కడే పుట్టారా?" అని తాను అడిగానని తెలిపారు. "పక్క గుంటూరు-విజయవాడ ప్రాంతం వారేమో అనుకున్నాను, కానీ ఆమె 'లేదు, లేదు... మాది హర్యానా' అని చెప్పారు" అని తెలిపారు.మన మాతృభాషను నేర్చుకోవడానికి మనం ఇబ్బంది పడుతుంటే, హర్యానా నుంచి వచ్చినప్పటికీ, ఆమె స్వయంగా తెలుగు నేర్చుకుని చక్కగా మాట్లాడుతున్నారని పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అభిమానానికి మరియు పిల్లలకు భాషను అర్థమయ్యేలా వివరించడానికి ఆమె పడుతున్న శ్రమకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇతర ప్రాంతాల వారికి మన మాతృభాషపై ఉన్న గౌరవంపై పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

## కిమ్స్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ సెంటర్ ప్రారంభం




**గుంటూరు డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్,)**

గుంటూరు జిల్లాలో వంధ్యత్వ చికిత్స రంగంలో కీలకమైన అడుగుగా... అత్యాధునిక సౌకర్యాలు, నిపుణ వైద్య బృందంతో %ఖ×మీా ఖీజు=ు×ూ×ూడ×ఎఖీ జజుచీ=జు% తన సేవలను అధికారికంగా ప్రారంభించింది. అత్యుత్తమ నాణ్యత అధునాతన సాంకేతికత శాస్త్రీయ పరిష్కారాలతో ప్రజల విశ్వాసాన్ని అందుకునేందుకు ఈ వైద్య కేంద్రం సిద్ధమైంది.శుక్రవారం గుంటూరు కొత్తపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన కిమ్స్ ఫెర్టిలిటీ %డ% ఐ.వి.ఎఫ్ సెంటర్ ను డిజాస్టర్ రెస్పాన్స్ %డ% ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ పి. వెంకట రమణ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. విజయలక్ష్మీ ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని...తల్లీ తండ్రులు కావాలనే ప్రతి జంటకు...కిమ్స్ ఫెర్టిలిటీ %డ% ఐ.వి.ఎఫ్ సెంటర్ విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వెంకట రమణ, డాక్టర్ నాగ ప్రత్యూష, డాక్టర్ శిరీష గురిజాల మాట్లాడుతూ ఫెర్టిలిటీ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను, లభించు సేవలను వివరించడంతో పాటు సెంటర్ యొక్క ప్రత్యేకతలను వివరించడం జరిగింది.ప్రస్తుత పరిస్థితులలో స్త్రీ, పురుషలు ఇరువురికి సమాన సమస్యలు ఉన్నాయిని, ఆధునికి చికిత్సా పద్ధతులలో వారి కలలను సాకారం చేసుకునే విధంగా, మరింత సులభంగా తల్లీదండ్రులు కావాలనే వారి కలలను నెరవేర్చుకోవచ్చు అని తెలిపారు.

## మెగా PTM ను ఘనంగా నిర్వహించిన ..



మెగా PTM ను ఘనంగా నిర్వహించిన ఎంపీపీ స్కూల్ నారాయణ రావు నగర్ చల్లపల్లి. హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయులు.. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమల చేసిన మెగా %ూువీ%.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చల్లపల్లి సర్పంచ్ శ్రీమతి పైడిపాముల కృష్ణ కుమారి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందిస్తున్నారు.. తల్లి దండ్రులు మీ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల లోనే చదివించాలని.. తెలియ జేసినారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రదర్శించిన తరల్ , హోలిస్టిక్ కార్డులు, అసెస్మెంట్ బుక్స్,జాదూ పీతర, లైబ్రరీ బుక్స్, గేమ్స్ మెటీరియల్ , క్రికెట్ కిట్ మొదలైనవి చూచి చాలా సంతోషం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కైతే పల్లి దాస్,ఉపాధ్యాయులు, టి. విజయదుర్గ ,%ఎష్ట్ర%. రాధారాణి, పి. దుర్గా ప్రసాద్, పి. బుల్లియ్య,%ంఎఠ% చైర్మన్ %ఎ%.సీతామహాలక్ష్మి, వైస్ చైర్మన్ %ంఎ% ఫర్జానా, అధిక సంఖ్యలో తల్లి దండ్రులు పాల్గొన్నారు. అందరికీ స్వీటు, హాట్, తో మంచి భోజనము చేసి పెట్టడమైనది....

## ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలా చేయూత అందిస్తుంది

















జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.

చల్లపల్లి డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్

శుక్రవారం జిల్లా కలెక్టర్ అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి మండలాల్లో విస్తృతంగా సుడిగాలి పర్యటన చేసి స్వయం సహాయక సంఘాల మహిళలు డిఆర్డిఏ ువెలుగు ద్వారా ఆర్థిక సహాయం పొంది ఏర్పాటు చేసుకున్న వివిధ రకాల డ్వాక్రా యూనిట్లను పరిశీలించారు. లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

తొలుత ఎస్వీ డ్రై క్లీనింగ్ పేరుతో ఏర్పాటు చేసిన వాషింగ్ స్టెయిన్ రిమూవర్ స్టీమ్ ఐరన్ శారీ రోలింగ్ డ్వాక్రా యూనిట్ను పరిశీలించి అంజలి ఎస్ హెచ్ జి సభ్యురాలు గరికపాటి సువర్ణ తో ముఖాముఖి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆమె వారి భర్త పెద్దన్న మాట్లాడుతూ తాము అవనిగడ్డతోపాటు బాపట్ల, రేపల్లెలో కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. తమ యూనిట్ ఏర్పాటు చేసి రెండు నెలలు అయిందన్నారు. తమ యూనిట్లో 20 మందికి ఉద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు. తమకు ముద్రా కింద 5 లక్షల రూపాయలు, పీఎంఈజీపి కింద 10 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి రుణ సహాయం పొందామన్నారు. తమకు నెలకు రెండు లక్షల రాబడి వస్తుందని అందులో ఈ యం. ఐ , వివిధ రకాల ఖర్చులు పోగా 30 వేల రూపాయలు మిగులు ఆదాయము లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్య ఘర్ ద్వారా సౌరఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని సలహా ఇస్తూ వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించి ఆదాయం పొందవచ్చన్నారు.

తదుపరి ఆర్.ఆర్.వుడ్ వర్క్స్ పేరుతో ఏర్పాటు చేసిన వుడ్ కార్వింగ్ వుడ్ డిజైనింగ్ వర్క్స్ డ్వాక్రా యూనిట్ను కలెక్టర్ పరిశీలించారు శ్రీరామ ఎస్ హెచ్ జి సభ్యురాలు అయిన మోకా ప్రేమలీల వారి భర్త గోవర్ధన్ రావు మాట్లాడుతూ తాము చాలా పేద కుటుంబానికి చెందిన వారమని, తమకు కార్పెంటర్ పనిలో అనుభవం ఉండడంతో బ్యాంక్ లింకేజీ ద్వారా 2 లక్షల రూపాయలు, పీఎంఈజీపి ద్వారా 10 లక్షలు వెరసి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంతో రెండు నెలలుగా యూనిట్ ఏర్పాటు చేసుకొని పనులు చేపట్టామని నెలకు ఖర్చులు ఈఎంఐలు పోగా 40 నుంచి 50 వేల రూపాయలు మిగులు ఆదాయం ఉంటుందన్నారు.కోడూరు నాగాయలంక మండలాల నుండి తమకు ఆర్డర్లు వస్తున్నాయనీ, తమ వద్ద ఇద్దరు ఉపాధి పొందుతున్నారన్నారు.

తదనంతరం కలెక్టర్ శ్రీ సాయి టైలరింగ్ పేరుతో నాగు ఎస్ హెచ్ జి సభ్యురాలు బొండాడ సుమ దేవి, వారి భర్త శివప్రసాద్ ఏర్పాటు చేసుకున్న శ్రీ సాయి టైలరింగ్ ఎంబ్రాయిడరీ డిజైన్ కంప్యూటర్ డిజైనింగ్ మగ్గం వర్క్స్ డ్వాక్రా యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు 4 నెలల కిందట బ్యాంకు లింకేజీ కింద 2 లక్షల రూపాయలు పీఎంఈజిపి కింద 12 లక్షల రూపాయలు వెరసి 14 లక్షల రూపాయలు మంజూరు అయిందని చుట్టుపక్కల నాలుగు మండలాల నుండి మంచిగా వ్యాపారం జరుగుతుందని 8 మంది వరకు కూలీలకు ఉపాధి లభించిందని, నెలకు 2 లక్షల రూపాయల రాబడి అందులో ఖర్చులన్నీ పోగా 50 నుంచి 60 వేల రూపాయలు ఆదాయం లభిస్తుందన్నారు.

అనంతరం జై దుర్గ భవాని పేరుతో ఎస్ఎస్సి మహిళలు బీమా శేషకుమారి, తక్కెళ్ళ వేద లక్ష్మి నడుపుతున్న వివిధ రకాల పళ్ళ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తమకు ఖర్చులన్నీ పోగా రోజుకు 4,500 ఆదాయం లభిస్తోందన్నారు.తదుపరి నాగాయలంకలో శ్రీ సరస్వతి ఎస్ హెచ్ జి సభ్యురాలు మేడ నాగ బసవమ్మ ఏర్పాటు చేసిన కొల్హాపూర్ బెల్లం డ్వాక్రా యూనిట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ బెల్లం టీ ఆస్వాదించి తనతోపాటు వచ్చిన అధికారులు సిబ్బందికి అందరికీ బెల్లం టీ ఇప్పించి ఆ బిల్లు మొత్తం జిల్లా కలెక్టర్ చెల్లించారు. ఈ సందర్భంగా నాగ బసవమ్మ మాట్లాడుతూ తనకు బ్యాంకు లింకేజీ కింద ఒకటిన్నర లక్ష రూపాయలు, స్త్రీ నిధి కింద మరో ఒకటిన్నర లక్ష రూపాయలు వెరసి 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం తో బెల్లం టీ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. తాము మహారాష్ట్ర నుండి ప్రతినెలా బెల్లం పొడి తెచ్చుకుంటున్నామన్నారు.

రోజుకు 5000 రూపాయల ఆదాయం ఉంటుందని అందులో ఖర్చులు 3 వేల రూపాయలు పోను 2 వేల రూపాయల నికర ఆదాయం లభిస్తుందన్నారు. ఇంకా వ్యాపారం రుణాలు కావాలని కోరగా ఇలాగ వెంటనే స్పందిస్తూ పి ఎం ఎఫ్ ఎం ఈ కింద రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు.నాగాయలంక మండలం గుల్లలమోద గ్రామంలోఎస్ హెచ్ జి సభ్యురాలు బొమ్మిడి లతా లక్ష్మి, ఆమె భర్త నరసింహారావు ఏర్పాటుచేసిన పడవల తయారీ డ్వాక్రా యూనిట్ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వారితో మాట్లాడి వారి ఆదాయ వివరాలను, మిగులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ముద్ర రుణాలు 10 లక్షల రూపాయలు, స్త్రీ నిధి కింద 75 వేల రూపాయలు మంజూరు అయిందన్నారు. సీజన్లో 5 లక్షల వరకు పని జరుగుతుందని, 25 మంది కూలీలు ఉపాధి పొందుతున్నారన్నారు. నెలకు దాదాపు ఒక లక్ష రూపాయలు అన్ని ఖర్చులు పోను మిగులు ఆదాయం ఉంటుందన్నారు.ఇంకా రుణాలు ఇవ్వాలని వారు కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ పీ ఎం ఈజిపి కింద మరో 20 లక్షల రూపాయలు ఇచ్చేందుకు హామీ ఇచ్చారు.

తదుపరి గుల్లలమోద గ్రామానికి చెందిన కొందరు మత్స్యకారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలో 300 ఎకరాలు వరద నీటితో ముంపుకు గురవుతోందని దాని నుండి రక్షణ పొందేందుకు ఎంపీ మంజూరు చేసిన 12 లక్షల రూపాయలతో కొంతవరకు రక్షణ గోడ పనులు జరిగాయని ఇంకను పంపింగ్ స్కీం పనులు నిదానంగా జరుగుతున్నాయని, త్వరగా పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈఈ రాయన్నతో ఫోన్లో మాట్లాడుతూ వెంటనే వారంలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే మత్స్యకారులు పడవలు సముద్రంలో వేటకు వెళ్లడానికి మధ్యలో మెరకవేయడంతో చాలా ఇబ్బందిగా ఉందని దాన్ని తొలగించి సహాయం చేయాలని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేయగా అందుకు వారు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామంలో తాజ్ మహల్ ఎస్ హెచ్ జి మహిళా సభ్యురాలు యన్ జ్యోతి కుమారి కరిష్మా ఫుడ్స్ పేరుతో పేరుతో ఏర్పాటు చేసుకున్న చెకోడీల తయారీ డ్వాక్రా యూనిట్నుజిల్లా కలెక్టర్ పరిశీలించి వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆమె భర్త రామచంద్రరావు మాట్లాడుతూ సీజన్లో రోజుకు 1500 ప్యాకెట్ల విక్రయంతో 60 వేల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.తదుపరి మండల కేంద్రమైన చల్లపల్లిలో శ్రీ లలితా దేవి ఎస్ హెచ్ జి సభ్యురాలు ఆకుల నలిని ఏర్పాటు చేసుకున్న దుర్గా బోటిక్ లేడీస్ టైలరింగ్ యూనిట్లు దుకాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు బ్యాంకు లింకేజీ కింద 1.82 లక్షల రూపాయలు, ముద్ర రుణాల కింద 2 లక్షల రూపాయలు ప్రభుత్వ మంజూరు చేసిందన్నారు. తమకు నెలకు ఖర్చులు అన్నీ పోగా 50 వేల రూపాయల ఆదాయం లభిస్తుందన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, నాగాయలంక తహసిల్దారు ఆంజనేయ ప్రసాదు, డిపిఎంలు మధు, సుధాకర్, ఏపిఎం శ్రీనివాస్, సీసీ శ్రీలక్ష్మి, ఎఫ్టిఓ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో పర్యటించిన టిడి జనార్ధన్





కారంపూడి : 05 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్ )

మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా వారి ఇంటికి వెళ్ళి కొద్దిసేపు గడిపారు . అనంతరం శివరామయ్య, సాంబశివరావు గృహాలకు వెళ్లి, కుటుంబ సభ్యులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఇప్పటికైనా మారకుంటే జీవితాంతం ప్రతిపక్షంలోనే కూర్చుంటారని విమర్శించారు. ఆయన మాయమాటలు నమ్మి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని చెప్పారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్ట భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల వివాహ అభియాన్ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రోగ్రాం





నందిగామ నియోజకవర్గం డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్ మొగులూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు బాల వివాహ అభియాన్ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా హై స్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్లో విద్యార్థులందరూ బాల్యవివా రహితర ఆంధ్రప్రదేశ్ కొరకు ప్రతిజ్ఞ పిల్లలతో చూపించిన సిజిపిజి లక్ష్మిభార్గవి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వాటి వలన కలిగే అనర్థాలను వివరించారు లీగల్ సెల్, ప్రొహిబిషన్ అధికారి కట్టా కిరణ్ కుమార్, సూపర్వైజర్ కరీమ,అంగన్వాడి కార్యకర్తలు టి వేణు, అనురాధ, నారాయణమ్మ, నాగలక్ష్మి హై స్కూల్ హెచ్ఎం పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అమీన్ సాహెబ్ పాలెం స్కూల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



నాదెండ్ల డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్

మండలం లోని అమీన్ సాహెబ్ పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయురాలు కొల్లి పద్మజ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్ర రావు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా మంత్రి లోకేశ్.. గత పాలకుల నిర్లక్ష్యం..విధ్వంసానికి గురైన రాష్ట్ర విద్యారంగాన్ని చక్కదిద్ది పూర్వవైభవం తీసుకొచ్చా రని చెప్పారు. నేటి విద్యార్థులు రేపు ఉన్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు తీసిపోని విధంగా విద్యాభ్యాసం అందేలా చేశారని అన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విద్యావ్యవస్థపై గొప్ప నమ్మకం కలిగించి, విద్యారంగ ప్రగతిలో వారిని భాగస్వామ్యుల్ని చేశారన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేలా .. తమ బిడ్డల భవిష్యత్ పై వారు ఆందోళన చెందకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం ఉపేంద్ర,సర్పంచ్ కామినేని లలిత నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కామినేని రత్తయ్య ఇంకా ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లి తండ్రులు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమఅభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గుంటూరు డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నేతాజీ నగర్, ఎస్‌విఎన్ కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, ముత్యాలరెడ్డి నగర్ సహా 39, 42, 43 డివిజన్లలో మొత్తం రూ.3 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్స్, సిసి రోడ్లు, సిసి కల్వర్ట్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వర్షాల సమయంలో లో-లైనింగ్ ప్రాంతాల్లో నీటి నిల్వ, మురుగు సమస్యలతో భాదపడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించి, స్థానిక కార్పొరేటర్లు వేములపల్లి శివప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు విజ్ఞప్తి మేరకు వెంటనే అంచనాలు తయారు చేసి ఈ అభివృద్ధి పనులకి ఆమోదం పొందినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కాంట్రాక్టర్లు నెల నుండి నెలన్నరలోపే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి%-%సంక్షేమాలను రెండు కళ్లుగా చేసుకుని ప్రజల శ్రేయస్సు కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య, మూల్పురి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా తురకా రామారావు నియమకం... బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు సిటీ :డిసెంబర్ 5(లక్ష్యం న్యూస్)**

భారతీయ జనతాపార్టీ స్థానిక జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా తురకా రామారావుకి బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు నియామకం పత్రం అందజేయటం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారు ఓబీసీ లకోసం ఎనలేని కృషి చేస్తున్నారు వారికోసం అనేక పథకాలను రూపొందించి బడుగు బలహీనా వర్గాలకోసం అనేక పథకాలను వారికీ అందిస్తున్నారు. ఈయొక్క పథకాలను ఓబీసీ లకు అందె విధముగా భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చాని బలోపేతం చేయాలని చెరుకూరి తిరుపతిరావు కోరడం జరిగింది. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గా నియామకమైన తురకా రామారావు మాట్లాడుతూ అహర్నిశలు శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్రములో గాని కేంద్రంలో పథకాలన్నీ ప్రజలకు చేరేవిధముగా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. నా నియామకానికి అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ గారికి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ గారికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్ గారికి గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు గారికి ధన్యవాదములు తెలియ చేస్తున్నాను. ఈకార్యక్రమంలో తుళ్లిమిల్లి రామకృష్ణ, నారాయణరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, కోవెలకారు రాకేష్ జీ, భాను కిషోర్ తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన రామారావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.3.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నేతాజీ నగర్, ఎస్‌విఎన్ కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, ముత్యాలరెడ్డి నగర్ సహా 39, 42, 43 డివిజన్లలో మొత్తం రూ.3 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్స్, సిసి రోడ్లు, సిసి కల్వర్ట్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వర్షాల సమయంలో లో-లైనింగ్ ప్రాంతాల్లో నీటి నిల్వ, మురుగు సమస్యలతో భాదపడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించి, స్థానిక కార్పొరేటర్లు వేములపల్లి శివప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు విజ్ఞప్తి మేరకు వెంటనే అంచనాలు తయారు చేసి ఈ అభివృద్ధి పనులకి ఆమోదం పొందినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కాంట్రాక్టర్లు నెల నుండి నెలన్నరలోపే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి%-%సంక్షేమాలను రెండు కళ్లుగా చేసుకుని ప్రజల శ్రేయస్సు కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య, మూల్పురి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదవైద్య విద్యార్థుల ఆశల వమ్ము తగదు




గుంటూరు డిసెంబర్ 5 (లక్ష్యం న్యూస్ ) గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన 5 వైద్య కళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ కేటాయించిన 60 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లను ప్రతిభ ఆధారంగా కాకుండా, ఒక్కో పీజీ సీటును ఏడాదికి 9 లక్షల నుండి 29 లక్షలకు స్వయానా ప్రభుత్వమే అమ్మకానికి పెట్టడం ప్రతిభ గల పేద వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేయడమేనని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాఎం ఆలా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు చేశారు. డాఎం ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ గత ప్రభుత్వం అమలు చేసిన 107, 108 జీ.వో.లను నాడు వ్యతిరేకించిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లు నేడు 107, 108 జీవోలను రద్దు చేయక పోగా గతంలోనె ప్రారంభమైన ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన పీజీ సీట్లను అమ్మకానికి పెట్టడం దారుణమని తెలుపుతూ వైద్య విద్యార్థులను నయవంచన చేశారని విమర్శించారు. 5 ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన 60 పీజీ సీట్ల లో సగం సీట్లు ఆలిండియా కోటాకు పోగా, మిగిలిన 30 సీట్లలో 15 సీట్లు పేమెంట్ సీట్లగా మార్చడం వలన రాష్ట్ర విద్యార్థులకు కేవలం 15 సీట్లు మాత్రమే మిగులుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంలో ప్రైవేట్ యాజమాన్యాలకు ఇప్పటికే ఒక్కొక్క కళాశాలకు 50 ఎకరాలకు పైగా భూములు, నిర్మాణంలో ఉన్న భవనాలు, అనుమతులను ఇచ్చిన %తీ%రాష్ట్ర ప్రభుత్వం నేడు రాబోవు 2 సంవత్సరాల పాటు వైద్యులు ఇతర సిబ్బంది జీతభత్యాలను చెల్లించడానికి అంగీకరిస్తూ 847 జీవోను విడుదల చేయడం ద్వారా ప్రజల సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడమేనని విమర్శించారు.ఒకవైపు 10 కళాశాలల నిర్మాణంకు అవసరమైన 5 వేలకోట్లను సమకూర్చలేమని పేర్కొంటూ మరోవైపు రెండు సంవత్సరాల పాటు వైద్య సిబ్బందికి జీత భత్యాలను ప్రభుత్వమే చెల్లిస్తామనడం వాళ్ల రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్లు కొరివి వినయ్ కుమార్, వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి లు ప్రసంగిస్తూ పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలను, విద్యార్థి యువజన సంఘాలను, సామాజిక, పౌర సంఘాలను ఆహ్వానించి ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సదస్సు లో భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందిస్తామని, ప్రజలను జాగృతులను చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి 590 జీవో రద్దు అయ్యేంత వరకు ఉద్యమిస్తామని లక్ష్మణ రెడ్డితెలిపారు.

## కృష్ణ తరంగ్ 2025 లో ఉత్సాహంగా పాల్గొన్న యువత



**మచిలీపట్నం డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం కృష్ణ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన కృష్ణ తరంగ్ 2025 లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు సాంస్కృతిక ప్రదర్శనలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు

## తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు

- కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ.లి
- కానూరు గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్ లలో మరియు, వి కానూరు గ్రామంలోని హై స్కూల్ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పేటీఎం)3.%వా% కార్యక్రమంలో పాల్గొన్న గోపు సత్యనారాయణ లి
- పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు-తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు.



**మచిలీపట్నం డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం మండలం, కానూరు గ్రామంలోని హై స్కూల్, వి కానూరు గ్రామంలోని హై స్కూల్ లో నిర్వహించిన "మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పేటీఎం) %-% బడి వైపు ఒక అడుగు" కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని . విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, పాఠశాల మరియు ఇంటి వద్ద పర్యవేక్షణ అత్యవసరం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, క్రమశిక్షణపై రోజువారీ శ్రద్ధ చూపాలని. ఉపాధ్యాయులు బోధనలో మరింత నాణ్యతను పెంచలన్నారు . ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఉత్సవ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పాల్గొనడం ఎంతో సంతోషకరం," అని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాల వైపు ఒక అడుగు వేయాలన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమన్వయం విద్యార్థుల విజయానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అనే రెండు బలమైన స్తంభాలపైనే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని. ఈ పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ విద్యార్థుల పురోగతిని సమీక్షించేందుకు, సమస్యలను చర్చించేందుకు ఒక పవిత్ర వేదిక కావాలన్నారు . ప్రతి విద్యార్థిలోనూ అపారమైన సృజనాత్మకత, ప్రతిభ దాగి ఉంటాయిని. వాటిని వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులదని . అదే సమయంలో, తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాల తర్వాత ఇంట్లో ఎంత సమయం చదువుకు కేటాయిస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉందనే దానిపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి వసతులు కల్పిస్తున్నామని. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, మన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో ధీటుగా పోటీపడేలా తీర్చిదిద్దాలన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని . ఇందుకోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని. తల్లిదండ్రులు ఈ పథకాలపై పూర్తి అవగాహన పెంచుకొని, తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించేలా కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ కమిటీ, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందితేనే, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయి అన్నారు. సమావేశం ముగిసిన అనంతరం అయన పాఠశాల ఆవరణలోనే విద్యార్థులతో కలిసి కూర్చుని, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం (మిడ్-డే మీల్స్) రుచిని, నాణ్యతను పరిశీలిస్తూ వారితో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము, ఈవన ఏసు, చీటికీనేటి అయ్యప్ప, బోలిశెట్టి నాని, గోపు వెంకటరమణ,కొక్కిలగడ్డ ప్రభుదాస్, వీర చిన్న, ఈవన సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మరియు భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిల భారత మహా సభల గోడ ప్రతులు ఆవిష్కరణ




- కార్మికులను వంచిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సిఐటియు అలుపెరుగని పోరాటం
- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.ఉమామహేశ్వరరావు

**నరసరావుపేట డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

కేంద్రంలో 12 ఏళ్ళ నుండి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను వంచిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తుందని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం నరసరావుపేట పట్టణంలో మున్సిపల్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యాయులు జీవరత్నం అధ్యక్షత వహించారు. ఈనెల 31 నుండి వచ్చే నెల 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించి మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినప్పటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు.రాష్ట్రంలో 48 వేల మందికి పైగా మున్సిపల్ కార్మికులు వేతనాలు పెరగక అవస్థలు పడుతుంటే ఇది మంచి ప్రభుత్వమని ప్రభుత్వ పెద్దలు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉద్యోగులకు ఇచ్చే ఎటువంటి ప్రయోజనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కావడం లేదని 60 ఏళ్లకే రిటైర్మెంట్ ఇస్తూ ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వటం లేదని విమర్శించారు. వైసిపి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. కారుణ్య నియామకాలు చేపట్ట కుండా దొడ్డిదారిన అధికార పార్టీ నాయకులు తమ అనునయుల వద్ద లంచాలు తీసుకొని ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించక పోగా ప్రపంచ దేశాలు మొత్తం 8 గంటల పని విధానం అమలు చేస్తుంటే భారతదేశంలో 13 గంటల పాటు పని విధానాన్ని అమలు చేయాలని వివిధ రాష్ట్రాలకు అదేశాలు జారీ చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్, రైల్వే, రక్షణ, ఎస్ఐసి, పోస్టల్, బ్యాంకు లాంటి సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెట్టి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందన్నారు. దీంతో ప్రజలకు రాబోయే కాలంలో ఇబ్బందులు తప్పవన్నారు. సిఐటియు అఖిల భారత మహా సభలలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. బిజెపి, ఎన్డీఏ కూటమి వ్యతిరేక విధానాలపై కార్మికులను, ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పోరాటం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఫెడరేషన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, మల్లయ్య, ఏసు, విజయలక్ష్మి, సామ్రాజ్యం, జాన్, నరసింహారావు, రమణ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**- మత్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు**

విజయపురిసౌత్ :05 డిసెంబర్ (లక్ష్యం న్యూస్) : ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మత్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం విజయపురిసౌత్ లోని సాగర్ క్యాంపు ప్రభుత్వ పాటశాలలో మెగా పేరెంట్స్ - టీచర్స్ కార్యక్రమం నిర్వహించారు.కూటమి ప్రభుత్వం లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులు మంచి ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాటశాల హెచ్ ఎం రాజేశ్వరి,స్కూల్ కమిటీ చైర్మన్ బొడ్డి సత్తిబాబు, చిట్టిబాబు, నర్సింహులు,ఉపాధ్యాయురాలు రమ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభావంతులు: తాసిల్దార్ రాజశేఖర్ నాయక్



మాచర్ల నవంబర్ 5 లక్ష్యం న్యూస్ :కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని మాచర్ల తాసిల్దార్ రాజశేఖర్ నాయక్ అన్నారు.వెల్దుర్తి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తల్లిదండ్రులు%–%ఉపాధ్యాయుల సమావేశం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసికట్టుగా..ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమావేశం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసికట్టుగా విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.తమ పిల్లల చదువుపై నిరంతరం చొరవ చూపాలని తల్లిదండ్రులకు సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని కోరారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. వెల్దుర్తి ఎంపీపీ సంజీవరెడ్డి పలువురు పాల్గొన్నారు..

## ఏపీ విద్యారంగంలో విప్లమాత్మకమైన మార్పులు : యాగంటి





**మాచర్ల ఇంచార్జ్ : 05 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సీఎం చంద్రబాబు, తనయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. టీచర్స్– పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో భాగంగా పట్టణంలోని వీరభద్రపురం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్నుద్దేశించి యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2029 నాటికి విద్యారంగం నెంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలకు కృషి చేయాల న్నారు. పరీక్ష ఫలితాలలో ప్రైవేట్ స్కూల్స్ కి ధీటుగా ఎదిగాయని 2025 పదవ తరగతి ఫలితాలు అందుకు నిదర్శనమని వెల్లడించారు. పల్నాడు జిల్లాలోనే పదో తరగతి ఫలితాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించింది ఒప్పిచర్ల గ్రామ విద్యార్థిని 598 మార్కులు సాధించింది అనిఅనిమార్కులు సాధించింది అని గుర్తు చేశారు. బాల బాలికల మధ్య వ్యత్యాసం చూపించకుండా ఉండాలని తల్లిదండ్రులను కోరారు. ఏపీ విద్యార్థులను ప్రపంచంలో అన్ని దేశాల విద్యార్థులకు పోటీపడేలా విద్యా బోధన చేయటమే నారా లోకేష్ బాబు గారి ఆశయమ న్నారు. విద్యా రంగాన్ని పటిష్టం చేయటం కొరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేయడం జరిగిందని అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ నిర్వహిస్తుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారంతోపాటు బుక్స్, యూనిఫామ్ షూస్, స్కూల్ బ్యాగ్స్ అన్ని రకాల స్టడీ మెటీరియల్ స్కూల్లోనే ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. హెచ్ఎం కేశవ రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ శాంత కుమారి, కొమెర శివ, కౌన్సిలర్ గట్ల అరుణ కోటిరెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**యడ్లపాడు డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంహెచ్. ఎమ్ జి విజయ భారతి అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమములో సుమారు 130 మంది తల్లి దండ్రులు పాల్గొన్నారు. సైన్సు పరికరాలు. లైబ్రరి పుస్తకాలు, స్పోర్ట్స్ పరికరాల ప్రదర్శనను తల్లి దండ్రులు తిలకించారు ఈ కార్యక్రమములో పాఠశాల విద్యా కమిటీ సభ్యులు పఠాన్ రిహానా, వైస్ చైర్మన్ జి. శివకృష్ణ, అతిథులుగా జరుగుల అంజేశ్వర రావు,పోపూరి రాఘవయ్య, ఎన్ కాళిదాసు, పోపూరి వెంకట రత్తయ్య,పోపూరి హరి బాబు, పోపూరి వెంకయ్య, అంజయ్య , పారా హరిబాబు తదితరులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయుటకు హామీ ఇచ్చారు. జిల్లాస్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో నియోజక వర్గం స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని కారు చోల శాంతి మరియు తల్లి ధనలక్ష్మిని అంజయ్య అభినందించారుతల్లి దండ్రులు విద్యా బోధన మరియు మధ్యాహ్నం భోజనం పై సంతృప్తి వ్యక్తం చేశారు

## ప్రాంగణ నియామక కార్యక్రమం



**నరసరావుపేట డిసెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

కేసానుపల్లి వద్ద ఉన్న స్థానిక ఎం.ఎ.ఎం. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 2025%–%26 విద్యాసంవత్సరానికి, బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ ట్యాప్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు.కళాశాలలో నిర్వహించిన వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ (జీడీ), వ్యక్తిగత ఇంటర్వ్యూ దశల ద్వారా కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు భవ్యశ్రీ, పుష్పలత, అనిత అనే ముగ్గురు విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్ గా ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జనవరి నెల మొదటి వారంలో జాయిన్ అవుతారని ఆయన పేర్కొన్నారు.ముందుగానే ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మంచి ప్రోత్సాహం లభించి, భవిష్యత్తు అవకాశాలను మరింత నమ్మకంగా ఎదుర్కోగలరని ఆయన అన్నారు.ఎంపికైన విద్యార్థులకు ముందుగా మూడు నెలల శిక్షణ అందించబడుతుందని, తదుపరి వార్షిక వేతనం కనీసం 4 నుండి 6 లక్షల రూపాయల వరకు ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి జె. రవిశంకర్, విభాగాధిపతులు రాధికా, సితార, నవీన్ పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## బాబాసాహెబ్ వర్ధంతి సభకు లక్ష్యం ఎడిటర్ చల్లా కు ఆహ్వానం

గుంటూరు, డిసెంబరు 5, లక్ష్యం న్యూస్ : భారతరత్న ,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాషువా, పూలే, పేరియార్, లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఈనెల 7వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటలకు గుంటూరు బ్రాడీపేట లోని యుటిఎఫ్ హాలులో ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు లక్ష్యం చీఫ్ ఎడిటర్ చల్లా మధుసూదన్ రావు కు ఆహ్వానం లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డొక్కా మాణిక్య వరప్రసాద్, జన చైతన్య వేదిక నుండి పల్లం రెడ్డి లక్ష్మణ్ రెడ్డి, ప్రసిద్ధ సాహితీ పరిశోధకులు పార అశోక్, విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె. జయసుధ, డిప్యూటీ తహసిల్దార్ పి ఏ కిరణ్ కుమార్, ట్రాన్స్కో డి.ఇ. ఎస్. ప్రకాష్, లక్ష్యం దినపత్రిక ప్రధాన సంపాదకులు చల్లా మధుసూదన్ రావు లు ఉన్నారు. గతంలో అంబేద్కర్ మనవడు చేతులు మీదుగా, మధుసూదన్ రావు పురస్కారం అందుకున్నారు. పత్రికా రంగానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి రాజ్యాంగంలో పొందుపరిచిన, హక్కులు విశిష్టతలు, నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంబేద్కర్ స్వయంగా మూక్ నాయక్ ( మూగ వీరుడు ) పత్రిక నిర్వహించి, తద్వారా ప్రజా పోరాటాలు చేశారు. చల్లా మధుసూదన్ రావు పత్రికా రంగంలో అనేక ఆటుపోట్లను తట్టుకుని, జాతీయ పత్రికలలో చేసిన అనుభవంతో సొంతంగా 12 ఏళ్ల క్రితం లక్ష్యం దినపత్రికను స్థాపించి, నిర్విరామంగా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో కష్టనష్టాలను అనుభవించి, అకుంఠిత దీక్షతో రాష్ట్రవ్యాప్తంగా లక్ష్యం దిన పత్రికలో పనిచేస్తున్న విలేకరులకు, అత్యంత ఫ్రీడం ఇచ్చి, సమాజం మార్పు కోరుతూ ప్రజల పక్షాన అక్షర ఆయుధంగా సంచలనాత్మక, కథనాలతో, పత్రికను నడిపిస్తున్నారు. తమ పత్రిక అధినేత చల్లా మధుసూదన్ రావుకు ముఖ్య అతిథుల ఆహ్వానం లో చోటు దక్కటంతో రాష్ట్రవ్యాప్తంగా లక్ష్యం దినపత్రిక విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విలేకరులు ఆకాంక్షించారు.

## పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

**విజయవాడ, డిసెంబర్ 5, లక్ష్యం న్యూస్**

ధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014లోని 5(2) సెక్షన్ను సవరించే ప్రతిపాదనకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ సవరణ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 5(2) సెక్షన్ ప్రకారం, హైదరాబాద్ను 10 సంవత్సరాలు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. అయితే, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్కు కొత్త రాజధాని పేరు ఎక్కడా పేర్కొనలేదు, కేవలం "రెసిడ్యువరీ ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్" అని మాత్రమే పేర్కొన్నారు. ఈ లోపం వల్ల రాజధాని విషయంలో చట్టపరమైన అస్పష్టత ఏర్పడింది. 2015లో టీడీపీ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించినా, గెజిట్ నోటిఫికేషన్ జారీ కాలేదు. అసెంబ్లీలో అమరావతిని ప్రతిపక్ష నేతగా జగన్ కూడా ఆమోదించడంతో ఇక రాజధాని సమస్య ఉండదనుకున్నారు.కానీ 2019–2024 మధ్య జగన్ సీఎం అయ్యాక మూడు రాజధానుల విధానం తెరపైకి తెచ్చారు. అమరావతి ప్రాజెక్టును నిలిపివేశారు. దీనికి వ్యతిరేకంగా అమరావతి రైతులు తీవ్ర పోరాటం చేశారు. న్యాయపరంగా కూడా జగన్ ప్రయత్నాలు సాధ్యం కాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించడంతో, చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది. మే 8, 2025న ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమరావతిని రాజధానిగా చట్టంలో చేర్చాలి అనే ప్రతిపాదన ఆమోదించారు. ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. తాజా సమాచారం ప్రకారం, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ సవరణకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు.కేబినెట్ సమావేశంలో ఆమోదం తర్వాత, సవరణ బిల్లును వింటర్ సెషన్లో పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నారు. బిల్లు రెండు సభల్లో ఆమోదం పొందిన తర్వాత, అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని అంచనా. అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అమరావతికి గెజిట్ వస్తే రైతులు మరితం ధైర్యంగా భూములు ఇచ్చే అవకాశం ఉంది. వైసీపీ స్టాండ్ ఏంటీరాష్ట్ర విభజన చట్టంలోని పదేళ్లకు మించకుండా ఏపీ, తెలంగాణకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగింది. ఆ గడువు ముగియడంతో తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతోంది. ఇప్పుడు విభజన చట్టాన్ని సవరిస్తే ఏపీకి కొత్త రాజధాని ఏర్పాటవుతుంది. అప్పుడు అమరావతి అన్స్టాపబుల్ అన్న ఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక పార్లమెంట్లో ఎలాగూ ఎన్డీయే పక్షాలకే బలం ఉండటంతో విభజన బిల్లు పాస్ అవడం ఈజీ కానుంది.అయితే అమరావతి బిల్లు పార్లమెంట్కు వచ్చినప్పుడు వైసీపీ సభ్యులు మద్దతిస్తారా లేదా అన్నది కూడా ప్రజల్లో చర్చ పెట్టాలని చూస్తోందట కూటమి. భవిష్యత్లో మళ్లీ రాజధాని మార్పుపై ఎలాంటి నిర్ణయాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణకు శ్రీకారం చుట్టింది.

## చట్టసభలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు టిడిపి ఆకాంక్ష



**గుంటూరు డిసెంబర్ 5( లక్ష్యం న్యూస్)**చట్ట సభలలో ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ విధానపరమైన ఆకాంక్ష అని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు.దానినిదృష్టిలో పెట్టుకొని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16వ తేదీల్లో ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని,దీనికోసం ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీలు చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ను గల్లా మాధవి తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ టిడిపి ద్వారానే బీసీల సమగ్ర అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. చట్టసభలల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పి కల్పించాలని దీనికోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు బీసీలు చేస్తున్నటువంటి ఆందోళనకు ఆమె సంఘీభావాన్ని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీల సామాజిక అభ్యున్నతి, ఆర్థిక సాధికారత, రాజకీయ సమానత్వం సిద్ధిస్తుందని మాధవి పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని, దీనికోసం కేంద్రం వద్ద కృషి చేస్తామని హామీ ఇచ్చిందని ఆ మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ రాష్ట్ర రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని ఆమె గుర్తు చేశారు. బీసీలకు సామాజిక రక్షణ చట్టం అమలు చేసేందుకు తగిన కార్యాచరణ రూపకల్పన జరుగుతుందని ఆమె ఓబీసీ సంక్షేమ సంఘం నేతలకు తెలిపారు.అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 15, 16 తేదీల్లో చట్టసభల్లో ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు దేశంలో ఆరు రాష్ట్రాలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీన్ని సాధించుకునేందుకు స్థానిక సంస్థల బీసీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు చలో ఢిల్లీ రావాలని వరప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. ఓబీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర గౌరవ సలహాదారులు రాజపుత్ర సత్యం సింగ్ మాట్లాడుతూ దేశంలో అత్యంత వెనుకబడి ఉన్నటువంటి అన్ని వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉందని కానీ 52% పైగా జనాభా గలిగినటువంటి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరమని, ఓబిసి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దేశంలో అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని, ఈ విషయంపై ఓబిసి వర్గానికి చెందిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధాన నిర్ణయం తీసుకొని ఓబీసీ వర్గాల అభ్యున్నతికి బాటలు వేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు.ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనిదే గోపికృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని ఓబిసి కులాల విద్యార్థులకు జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని వర్తింపజేయాలని, దేశంలో పరిశోధనాత్మక విద్యకు ప్రాధాన్యత కల్పించి ప్రతి రీసెర్చ్ స్కాలర్ విద్యార్థికి 30 వేల రూపాయలు స్టైఫండ్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పరుచూరి సంజీవరావు,రాచకొండ లక్ష్మయ్య, కే కిరణ్ కుమార్, ఓబీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మన్యం అంకమ్మ, నగర కార్యదర్శి చల్ల శిరీష, ఎం లక్ష్మీ ప్రసన్న, టిడిపి నాయకులు దోవ లక్ష్మయ్య, బట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ప్రతిభ

### – తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశంలో అధికారులు



**మాచర్ల : డిసెంబర్ 5 లక్ష్యం న్యూస్**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తాసిల్దార్ కిరణ్ కుమార్, ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు%–%ఉపాధ్యాయుల సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడిన అధికారులు, పిల్లల చదువుపై నిరంతరం చొరవ చూపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమావేశం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరించుకోవడం ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని పరిశీలించి, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. తరువాత విద్యార్థులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గట్ల అరుణ కోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు సహా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర బుక్ హౌస్ ను సందర్శించిన మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్.





**గుంటూరు (లక్ష్యం ప్రతినిధి):** డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూవిశాలాంధ్ర పబ్లికేషన్స్ గుంటూరు ఆధ్వర్యంలో జరుగుతున్న పుస్తక మహోత్సవం లో ఎన్నో మంచి పుస్తకాలు అందుబాటులో ఉంచారన్నారు.పుస్తకాలు చదవటం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చు, అంతేకాకుండా ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు అని వారు తెలిపారు.పుస్తక ప్రియులంతా ఈ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలని కోరారు.సోషల్ మీడియా వలన మానసిక అనారోగ్యం ఏర్పడుతుంది, అన్ని రకాల సాహిత్యం, అన్ని రకాల పుస్తకాలు విశాలాంధ్ర బుక్ హౌస్ లో ఉంచారని తెలిపారు. మానసిక ఆనందం కలగాలంటే కేవలం పుస్తక పఠనం వల్లనే జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ గారు, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్ గారు, సోషల్ యాక్టివిస్ట్ సంజీవరెడ్డి గారు, దళిత నాయకులు సముద్రాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.